*Sri N Ramachandra Reddy* —(*a*) The answer is in the negative

(*b*) The Existing procedure which enables checks and counter checks has stood the test of time There is very little scope for recording false measurements and for officers to levy heavy penalties on the basis of false or incorrect measurements

శ్రీ మహ్మద్ తహశీలు - అడవులలో యీ డిపార్టుమెంటు ద్వారా కలప దొంగతనాలు జరగటం, ఆ కలపను అమ్ముకొనటం, అది పూడ్చుకొనుటకు గిరిజనులపైన చిన్న చిన్న నేరాలు చేసినవారిపైన ఆ పెద్దనేరాలు బనాయించి హెవి కాంపౌడ్స్ వేస్తున్నారు భద్రాచలం రేంజిలో ముగ్గురిమీద వెయ్యి రూపాయలు జరిమానా వేశారు వారుపోడు వ్యవసాయంకొరకు అడవిని నరికారని ఒకరికి రు 300, యింకొకరికి రు 300, మరియొకరికి రు 400 జరిమానా వేశారు గిరిజనులవరకైనా వారిమీద కేసులు పెట్టేటప్పుడు ఫారెస్టు

ఆఫీసర్ను వారి కలపను తనిఖీచేసి జరిమానా వేస్తే కాంపౌండ్ చెయ్యగల్గే అవకాశం ఉంటుంది అంతవరకైనా ఏర్పాటు చేస్తారా

శ్రీ యస్ రామచంద్రారెడ్డి – నేచర్ ఆఫ్ ది కేస్‌ను బట్టి పెనాల్టి వేస్తారు అటువంటి క్రైమ్స్ జరిగినప్పుడు ఫారెస్టుగార్డ్ వెళ్లి రెడ్ హేండెడ్‌గా పట్టుకొని ఆ కలపను మునిఫ్ వద్దకు తీసుకువెళ్లి హెచ్ ఫారములో ఆ మెజర్‌మెంట్సు ఎక్కించి ఆ విధముగా అందరి ఎదుట జరిగిన తరువాతకూడ ఆ కలప ఎక్కువగా వ్రాయటం జరగదు హెచ్ ఫారములో మెజర్‌మెంట్సు ప్రకారం కోర్టులో కలపను దాఖలు చేయవలసి యుంటుంది ఇండివిడ్యుయల్‌గా ఎవరికైనా అన్యాయం జరిగిందనుకుంటే హైయ్యర్ ఆఫీసర్సుకు పిటిషన్సు పెట్టుకోవచ్చు ఆ తీరుగా పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నది

శ్రీ మహ్మద్ తహశీలు – ఆ పటేలుకు చదువురాదు వేలుముద్ర వేయించుకొంటారు హెచ్ ఫారములో ఎక్కువ వ్రాస్తారు మళ్లీ ఆ గిరిజనులు కోర్టుకు వెళ్లాలంటే వారు ఆర్థికంగా యిబ్బంది పడుతున్నవారు కాబట్టి వెళ్లలేరు అందువలన గిరిజనుల వరకైనా కలపను ఆఫీసరు చూచిన తరువాత కేసు పెట్టే ఏర్పాటు చేయిస్తారా ?

శ్రీ యస్ రామచంద్రారెడ్డి — గ్రామాలలో చదువువచ్చిన వారుకూడ ఉంటారు ప్రతి చిన్న క్రైముకు డి యఫ్ ఓ రావాలంటే అది ఆచరణ యోగ్యం కాదు ప్రత్యేకమైన కంప్లెయింట్స్ ఉంటే దరఖాస్తులు పెట్టుకొనవచ్చును విచారణ చేస్తారు

శ్రీ మహ్మద్ తహశీలు – డి యఫ్ ఓ ప్రతినెల గ్రామాలకు కేంపుకు వెళ్లటం జరుగుతోంది కేంపుకు వెళ్లినప్పుడు చూడవచ్చును ఏవరో ఆ గ్రామంలో చదువు వచ్చినవారిచేత చూపించుకోవాలంటే కుదరదు

శ్రీ యస్ రామచంద్రారెడ్డి – క్రైమ్ జరిగినప్పుడు వెంటనే పట్టుకొని రికార్డు చేయవలసి యుంటుంది, మెజర్‌మెంట్స్ తీసుకోవలసి యుంటుంది ప్రతిదానికి డి యఫ్ ఓ వెళ్లుటకు అవకాశం ఉండదు

శ్రీ వి సుందరయ్య ఫారెస్టు ఉద్యోగస్థులకు, గిరిజనులు అడవిలో ప్రవేశించారనే కారణంచేత కేసులుపెట్టే అధికారం యివ్వటంవల్ల గిరిజనులచేత బలవంతంగా వెట్టి చేయించుకొనుటకు దారి తీస్తోంది వారు వెట్టి చేయకపోతే ఏదో నేరం చేసినట్లు కేసుపెట్టటం జరుగుతోంది గిరిజనులు అడవులలో ప్రవేశించారని కలప కొట్టుకున్నారని యీ పెట్టీ ఫారెస్టు ఉద్యోగస్థులు కేసులు పెట్టుటకు వీలులేకుండ చేయాలి ఏమైనా కేసులు ఉంటే, ఆ రికార్డు హైయ్యరు ఆఫీసర్సుకు పంపి వారు తణిఖీ చేసిన తరువాత కేసుపెట్టే ఏర్పాటు చేస్తారా?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి – డి యస్ ఓ చూడాలంటే కష్టము వెట్టి చేయించుకొంటున్నారనే కంప్లెయింటుకు ఉప మినిస్టరుగారు జవాబు చెప్పారు వెట్టి చేయించుకోకూడదని ఉత్తర్వులు జారీ చేశారు

మిస్టర్ స్పీకర్ – అదికాదు కేసుపెట్టే ముందు పెద్ద ఆఫీసర్లు రికార్డులు పరిశీలిస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి – ప్రతి కేసు డి యస్ ఓ చూసే అవకాశం ఉండదు అసిస్టెంటు కన్సర్వేటర్ గాని యింకెవరైనా గాని ఉంటారు వారు చూస్తారు ఆ పాంచ్ ఫారము కోర్టులో దాఖలు చేయబడుతుంది

శ్రీ వి సుందరయ్య – వెట్టి చేయించుకోకూడదని, – వారికి కూలి యివ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అది కాదనను కాని వారిమీద క్రింది ఉద్యోగస్థులు కేసులు పెట్టుటకు అవకాశం లేకుండాచేసి పై ఉద్యోగస్థులు మాత్రమే విచారించి కేసులు పెట్టాలనేది ప్రభుత్వం పునారాలోచిస్తారా?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి ఆలోచిస్తాము

## *Additional Industrial Estate in Old Hyderabad City*

180—

*234 (1711) Q —*Sri S Kasi Reddy* —Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(*a*) whether the Government propose to establish an additional Industrial Estate in the Old Hyderabad City ,

(*b*) the estimated expenditure for the said purpose , and

(*c*) the industries to be established in the said Estate?

[*The Minister for Agriculture and Labour deputised the Minister for Small Scale and Cottage Industries and answered the questions* ]

*Sri N Ramachandra Reddy* —(*a*) There is no such proposal yet But it is the desire of the Government to have few more Industrial Estates in the old City areas

(*b*) & (*c*) Do not arise

## *Short Notice Question and Answer,*

### *Exemption of Sales Tax for Meat Dealers*

180 A

S N Q No *1421 V *Smt T Lakshmikantamma* —Will the hon Minister for Finance and law be pleased to state

(*a*) whether the Government received representations from the Meat Dealers of the State to exempt them from Sales Tax

(*b*) what is the recommendation of the Sales Tax Advisory Committee in this regard and

(*c*) the action taken by the Government with regard to the representations ?

*The Minister for Finance and Law (Sri K Brahmananda Reday)* —(*a*) The answer is in the affirmative

(*b*) The recommendation of the Sales Tax Advisory Committee is that a way should be found to lessen the burden of tax substantially on the butchers or to exempt them from tax if found possible and that towards this end, the Board of Revenue might submit proposals for the levy of tax at slab rates on the Meat Dealers or to exempt them from tax

(*c*) The Government have decided to levy tax at stab rates on butchers whose turnover per year is not more than Rs 20,000/- Necessary orders in this regard will be issued very shortly

శ్రీమతి ని అమ్మన్నరాజా (అత్తిలి) - అధ్యక్షా ఈ ప్రశ్న ఆవు మాంసంకు సంబంధించిందా? మేక మాంసంకు సంబంధించిందా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - గోట్, షీప్ మీట్ కు సంబంధించింది

శ్రీ పి సుందరయ్య - అధ్యక్షా సేల్స్ టాక్స్ అడ్వయిజరీ కమిటీ క్రితం సంవత్సరం నవంబరులో చేసిన రికమెండేషన్స్ మరల నవంబరు వచ్చేవరకు అమలు జరుపకూడదనేది ప్రభుత్వ ఉద్దేశమా? ఇంత ఆలస్యం అయినదానికి కారణం ఏమిటి? మంత్రిగారు ఆ సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీలో మూడు మాసాలలోనే చేస్తామని చెప్పినా తొమ్మిది మాసాలదాకా ఎందుకు చేయలేదు? దానికి బాధ్యులైన ఉద్యోగులు ఎవరు? వారిపైన ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - ప్రభుత్వం యీనాటికైనా చేసినందుకు మనం సంతోషించాలి సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీవారు ఒక సిఫార్సు చేశారు

That a wav will be found to lessen the burden of tax substantially of the butchers or to exempt them from tax if found possible and towards this end the Board of Revenue might submit proposals for the levy of tax at slab rates on the dealers

అని సిఫార్సు చేశారు ఇది బోర్డ్ అఫ్ రెవిన్యూకు పోవాలి వారు విచారించాలి ప్రభుత్వం ఇప్పుడిచ్చే కన్‌సెషన్సు వల్ల నాలుగు లక్షల రూపాయలు స్టేటుకు వచ్చేది పోతుంది 4 లక్షల రూపాయలు పోతున్నప్పుడు ఒకటికి రెండు సార్లు ఆలోచించి చేయవలసి ఉంటుంది

మిస్టర్ స్పీకర్ - రెవిన్యూబోర్డు నుండి వచ్చిందా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - వచ్చింది ప్రభుత్వ కన్సిడరేషన్ కూడ అయినది ఒక నిర్ణయానికి కూడ వచ్చాము

The Government have decided to levy taxes at slab rates on butchers It will be not more than 20 per cent Necessary orders in this regard will be issued very shortly

అని చెప్పామగదా ఆర్డర్సు త్వరలోనే ఇస్తాము

శ్రీ పి సుందరయ్య - సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీలో మంత్రిగారు చెప్పిన మాట వారికి జ్ఞాపకం చేస్తున్నాను మేము వెళ్లిన చోటకల్లా ప్రజలు ప్రదర్శనలు చేస్తున్నారు మా గొంతులు కోస్తారేమోనని భయంగా ఉంది వారు చాలా పేదలు వారిని సేల్సుటాక్సు నుండి పూర్తిగా exempt చేయటానికి త్వరగానే ప్రయత్నం చేస్తాము"—అని అన్నారు వారావిధంగా క్రితం నవంబరులో చెప్పటం జరిగింది ఈ చిన్న ప్రపోజల్ ఆలోచించటానికి తొమ్మిది నెలలు పట్టిందంటే—ఆలస్యం ఎక్కడ జరిగింది? దానికి బాధ్యులు ఎవరు? విచారణ చేయిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దీంట్లో విచారణ చేయవలసిన విషయం ఏమీ లేదండి ముఖ్యమంత్రిగారు గాని, నేనుగాని, ఇతర మంత్రులు గాని జిల్లాలకు వెళ్లినపుడు అనేక చోట్ల యీ మీట్ డీలర్సు రిప్రజెంట్ చేసినారు దరఖాస్తు లిచ్చినారు ఈ టాక్సు కట్టటం కష్టమని ఈ లెక్కలు maintain చేయటం కష్టమని చెప్పినారు వారు పేదవారు కాబట్టి వారు లెఖ్ఖలు మెయిన్‌టెయిన్ చేయటం కష్టం కాబట్టి, వారికి burden తగ్గించాలనేది ప్రభుత్వం సంకల్పం కాబట్టి, యీ కార్యక్రమం చేయబడింది సేల్సుటాక్సు అడ్వయిజరీ కమిటీ

సిఫార్సు లొచ్చిన తర్వాత, బోర్డ్ ఆఫ్ రెవిన్యూ వారి ప్రపోజల్స్ అడిగాము వారు దీనివల్ల బహుశా మన స్టేటుకు వచ్చే loss of revenue ఎంత మొదలైన వివరాలు సేకరించటం జరిగింది ఆ వివరాలు అనేక సీటీజల దగ్గర నుండి, అనేక చోట్లనుండి తెప్పించవలసి ఉంటుంది దీనివల్ల మనస్టేటుకు వచ్చే loss of revenue ఎంతో తెలుసుకొన్న తర్వాత-ప్రభుత్వం ఒకటికి రెండు సార్లు విచారించి యీ నిర్ణయం తీసుకోవటం జరిగింది పదివేలలోపు టరనోవర్ ఉన్న వారి కెవరైనా సరే టాక్స్ లేదనే సంగతి మీకు తెలుసును పదివేలు ఇరవై ఐదువేలు మధ్య టరనోవరో ఉన్నవారిపై regular సేల్సుటాక్స్ తీసివేసి ఒక slab rate వేయాలని నిర్ణయించటం జరిగింది పదివేలు, పదిహేను వేలు మధ్య టరనోవర్ ఉన్నవారు సంవత్సరానికి 50 రూపాయలు కడితేచాలు పదిహేను వేలు, ఇరవై ఐదు వేలు మధ్య టరనోవరు ఉన్నవారు 100 రూపాయలు లైసెన్సులాగా కడితేచాలు 25 వేల పైన టరనోవరు ఉన్నవారు చిన్నవారై ఉండరు ఎక్కువ వ్యాపారం చేసేవారై ఉంటారు మనం యీవిధంగా నూటికి 80 మంది డీలర్సుకు చాల రిలీఫ్ ఇచ్చి ఉంటాము దీనివల్ల ప్రభుత్వానికి సుమారు 4 లక్షల రూపాయల రెవిన్యూ పోతుంది అయినప్పటికి ఇది చేయాలని నిర్ణయించినాము

శ్రీ పి సుందరయ్య -త్వరలోనే అంటే-ఎప్పుడు order pass చేస్తారో మంత్రిగారు చెటుతారా? ఏ తారీఖున order pass చేస్తారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి తొందరలోనేనండి ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో చేస్తున్నది ఆ జి వో ఇస్యూకావటానికి మూడు నాలుగు రోజులు పట్టవచ్చును

శ్రీ పి సుందరయ్య సేల్సుటాక్స్ అడ్వయిజరీ కమిటీలో పూర్తి వివరాలన్నీ ఆ రోజే మా ముందు పెట్టారు "ఇప్పుడు హైదరాబాదులో దీనిని వసూలు చేయటము లేదు అందుచేత ఐదు లక్షలు కూడ నష్టం రాదు ఇక్కడ కూడ వసూలు చేయగలిగితే వచ్చే నష్టం అది" అనికూడ అప్పుడు చెప్పారు మరి-ఇంకా లెఖ్ఖల సేకరణకు తొమ్మిది నెలలు పట్టిందంటే అర్థం కావటంలేదు దీనివల్ల ప్రభుత్వ ఎడ్మినిస్ట్రేషన్ ఎఫిషియన్సీ ఏరీతిగా ఉన్నదో తెలుస్తుంది ఆ రకంగా ఆలస్యం జరగకుండా జాగ్రత్త తీసుకొంటాము' అని చెప్పకపోతే-మంత్రివర్గం చేసిన నిర్ణయాలకు ఏమి విలువ ఉంటుంది? శాసనసభ చేసే నిర్ణయాలకు ఏమి విలువ ఉంటుంది? చేసిన నిర్ణయాలను అమలు జరిపేదానికే ప్రభుత్వానికి తొమ్మిది నెలలు పడుతున్నది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి –మంత్రులు చెప్పినదానికి, శాసనసభ చెప్పినదానికి ప్రత్యేకమైన విలువ ఉన్నది ప్రభుత్వం తరఫున నేను కన్సిడర్ చేస్తానని చెప్పినపుడు, సక్రమంగా కన్సిడర్ చేయవలసి ఉంటుంది అన్ని విషయాలు ఆలోచించాలి అవసరమైన సమాచారం సేకరించాలి డబ్బు నష్టమయ్యే విషయాలలో మరింత ఎక్కువగా ఆలోచించి చేయాలి ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి అందుకనే కొంచెం ఆలస్యం జరగటంలో విశేషం ఏమీలేదు ఈరోజున ఒక నిర్ణయానికి మనమందరము వచ్చాము కాబట్టి సరిపోతుందని నేను అనుకొంటున్నాను

*Issued on 9-5-62*

Volume VII

No 2

1st August, 1961
(Tuesday)

10th Sravan
1883 S E

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## Part I—Questions and Answers

CONTENTS

Pages

[illegible]

The

# Andhra Pradesh Legislative Assembly Debates

*(Part I—Questions and Answers)*

## OFFICIAL REPORT

---

**Seventh day of the Twelfth Session of the Andhra Pradesh Legislative Assembly**

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 1st August, 1961*

The House met at Half Past Eight of the Clock

*[Mr Speaker in the Chair]*

### ORAL ANSWERS TO QUESTIONS

*Licences to the M L As for S B B L Model Guns*

181--

*286 (2087 M) Q —*Sri K Venkata Reddy [Put by Sri Basavamanayya]* Will the hon Chief Minister be pleased to state

(a) whether the District Magistrates are sanctioning licences to the M L As when they submit application for licence for the S B B L Model Guns, for their use during their tour in their constituencies for the purpose of self protection

(b) if not, whether the Government are providing any protective measures for them for the discharge of their responsibilities

(c) whether the petition submitted by Sri K Venkata Reddy, M L A to the District Magistrate, Nellore for licence for a S B B L Model Gun has been rejected by the said officer,

(d) whether it is a fact that a licence had been previously given to the said M.L A ?

*The Chief Minister—(Sri D Sanjivayya)* (a) Yes Sir. District Magistrates and the Commissioner of Police are com

petent under the Indian Arms Rules to issues licences for all types of weapons except Pistols, revolvers and prohibited bore weapons Arms licences are granted to all those who apply for such licences including M L,As , if it is established that the need is genuine and there is no security objection

(b) Does not arise

(c) Yes, Sir

(d) Yes Sir The licence granted to the Honourable Member lapsed as he did not purchase and produce the weapon within the stipulated time limit

శ్రీ బసవ మానయ్య — (ఎ) కు సమాధానంయిస్తూ నిరాకరించాము అన్నారు ప్రథమంగా వారికి లైసెన్సుయిచ్చి prescribed time లోపల, 8 నెలలలో, వారు తీసుకోనందున licence cancel అయింది మళ్ళీ fresh petition యిచ్చినారు అవసరం ఉన్నదనే licence యిచ్చినారు Time bar అయిన తరువాత మళ్ళీ petition యిస్తే reject చేయడానికి కారణం ఏమిటి ?

శ్రీ డి సంజీవయ్య — మళ్ళీ petition గవర్నమెంటుకు యివ్వనక్కరలేదు రెవెన్యూ బోర్డుకు పెట్టవలసి ఉన్నది Revenue Board కు పెట్టకుండా గవర్నమెంటుకు పెడితే నిరాకరించారు

శ్రీ బసవ మానయ్య - మొదట గవర్నమెంటుకు petition యిచ్చినారు తీసుకోలేదని cancel అయింది మళ్ళీ fresh గా యిచ్చినారు వారిమీద ఏమైన case ఉన్నదా ? కారణం ఏమిటి ? ఎందుకు reject చేసినారు ?

మిస్టరు స్పీకర్ — మళ్ళీ collection కే యిచ్చారు అంటున్నారు

శ్రీ డి సంజీవయ్య — అయితే ఎందుకో విచారణ చేస్తాను

శ్రీ డి కొండయ్య చౌదరి (కందుకూర్) — M L A గారు దరఖాస్తు చేశారు Legal గా ఏ ఏ functions discharge చేయడానికి ఎవరు అభ్యంతరం పెట్టారు Protection ఎందుకు కావలసి వచ్చింది ఏ పరిస్థితులలో ఆయనకు gun కావలసి వచ్చింది తాను discharge చేయవలసిన duty ఏమో కలెక్టరుగారికి మనవిచేశారా ? ప్రభుత్వంవారికి తెలియజేశారా ?

శ్రీ డి సంజీవయ్య — కేవలం duties, responsibilities protection కోసం కాకుండా game కోసం కూడ తీసుకోవచ్చును hunting కు పోతాము అని తీసుకోవచ్చును genuine గా అడుగుతున్నారో, దురుద్దేశ్యంతో అడుగుతున్నారో విచారణచేసి కలెక్టరుగారు మంజూరు చేస్తారు

శ్రీ బసవ మానయ్య — కలెక్టరుకు petition యిచ్చిన తరువాత reject అయినదా అంటే అయింది అన్నారు

మిస్టర్ స్పీకర్ — మళ్ళీ కలెక్టరుకు యిచ్చినట్లయితే విచారిస్తాము అన్నారు reject అయిన తరువాత రెండోసారి కలెక్టరుకుయిస్తే అదిఏమిటో కనుక్కుంటాము యిప్పుడు జవాబు చెప్పడానికి వీలులేదు, నాకు తెలియదు అన్నారు

శ్రీ బసవ మానయ్య — "(ఇ) లో విధానసభా సభ్యుడు కె వెంకటరెడ్డి యస్ బి బి ఎల్ నమూనా తుపాకి లైసెన్సుకొరకు నెల్లూరుజిల్లా మేజిస్ట్రేటుకు పెట్టుకొనిన అర్జీని ఆ అధికారి నిరాకరించి యున్నారా ? అంటే అవును అన్నారు

మిస్టర్ స్పీకర్ — మొదటిది నిజమే రెండోది విచారిస్తాము అన్నారు

## *Tractors owned by Nizam Sugar Factory*

182—

*226 (1631) Q -*Sri P Rajagopal Naidu* (*Tavanampalle*) Will the hon Chief Minister be pleased to state

(a) the number of tractors owned by Nizam Sugar Factory

(b) the number of tractors repaired during 1959 to 1961

(c) the expenditure incurred towards the repairs of the tractors,

(d) the present cost of new tractor of that type ,

(e) the cost of the spare parts purchased for the repair of the tractors during 1959 to 1961

(f) the cost of the spare parts that were in the store in the Sugar Factory ,

(g) the reasons for not using the spare parts in the Sugar Factory for repairing the tractors of the Sugar Factory ,

(h) the number of tractors which are under repair amon gst the tractors repaired recently and

(i) the reasons for their breakdown within a short period ?

*Sri D Sanjivayya* —(a) Forty three Tractors are owned by the Nizam Sugar Factory Limited

(b) Thirty seven tractors were repaired during the year 1959 to 1961

(c) 6 19 lakhs were spent for repairs during 1959–1961

(d) The present cost of each tractor ranges from Rs 1 30 lakhs to 2 50 lakhs with bull dozers and Rs 1 lakh to 2 10 lakhs without bull dozers

(e) Spare parts worth Rs 5 00 lakhs were purchased for repairs during the years 1959 to 1961

(f) Spare parts worth Rs 7 15 lakhs and Rs 6 14 lakhs were in store as on 20–6–1959 and 30–6–1960 respectively which include spare parts of tractor implements and attachments

(g) Spare parts which were not in store were purchased and some parts which are stored have become outmoded and unserviceable

(h) No tractor which has been recently repaired is now under repairs

(i) Does not arise

*Procelain Industry and the Glass Factory at Gudur*

183—

*231 (1688) Q —*Sri Kasi Reddy [Put by Sri S Vemayya] (Buchireddypalem–Reserved)* Will the hon Chief Minister be pleased to state

(a) whether the Government decided to convert into a Joint Stock Company under the Public Sector, the Procelain Industry and the Glass Factory at Gudur, Nellore district, and

(b) if so, the reasons therefor?

*Sri D Sanjivayya* —(a) Yes, Sir

(b) The Government have decided to convert the Government Ceramic Factory and the Government Block Glass Factory, Gudur, into a Single Joint Stock Company in the public sector, as this form of management enables an undertaking to meet its future financial needs by loans and/or other arrangements with banks and other financial institutions It also provides advantages in the day to day management

శ్రీ యస్ వేమయ్య — గూడూరు ఎంగాడి ఫ్యాక్టరీ నెల్లూరులో ఉన్న ప్రైవేటు ఎంగాడి ఫ్యాక్టరీ రెండూ ప్రభుత్వం సేకరించి 2 లక్షలు ఖర్చుపెట్టినట్లయితే సాలుకు 12 లక్షల రూపాయలు ఆదాయం వచ్చేదానికి వీలు ఉన్నది ప్రభుత్వం వారు దానిని దర్యాప్తు చేయించి రెండు combined చేసి ఆ పరిశ్రమను నడపడానికి ఆలోచిస్తారా ?

శ్రీ డి సంజీవయ్య — నెల్లూరులో ఉండే పరిశ్రమ ప్రభుత్వానిదికాదు ప్రైవేటుది వారు అమ్మే పరిస్థితిలో ఉన్నారో లేదో, తీసుకుంటే లాభదాయకం అవునో కాదో మొదలైనవన్నీ పరిశీలన చేయాలి

శ్రీ ఎస్ వేమయ్య — నెల్లూరులో ఉండేది ప్రైవేటుది mismanagement వల్ల అది close అయిపోయింది దానికి assets 8 లక్షల వరకు ఉన్నవి ఇప్పుడు రెండులక్షలు ఖర్చుపెట్టినట్లయితే factory run అవడానికి వీలుఅవుతుంది ప్రభుత్వంవారు ఆలోచించి రెండింటిని combine చేసి co-operative basis మీదగాని, Joint Stock Company పద్ధతిన గాని చేసినట్లయితే ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తుంది ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని పంపి దర్యాప్తు చేయించి రిపోర్టు తెప్పించి ఆలోచిస్తారా ?

శ్రీ డి సంజీవయ్య గూడూరులో ఉండేది Joint Stock Company చెయ్యాలని నిశ్చయం చేసుకున్నాము ఇది ప్రైవేటుది Mismanagement వల్ల మూతపడ్డదో మరే కారణంచేత మూతపడ్డదో తెలియదు దానినికూడ దీనిలో చేర్చాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదు విచారణ చేయించమంటే చేయించి లాభదాయకంగా ఉన్నదో లేదో చూద్దాము

శ్రీ ఎస్ సి శేషాద్రి (రాయదుర్గ్) — 1959-60 బడ్జెట్ స్పీచ్‌లో finance Minister గారు గూడూరు బ్లాక్ గ్లాస్ ఫ్యాక్టరీ అభివృద్ధి చేయడానికిగాను కొంత డబ్బు కేటాయించినాము అని చెప్పడం జరిగింది అది ఆ గూడూరు గ్లాస్ ఫ్యాక్టరీకి ఖర్చుపెట్టినారా ? ఇది Joint Stock Company అని చెపుతున్నారు దానిలో గవర్నమెంటు major shares తీసుకోడానికి నిశ్చయం చేసినదా ?

శ్రీ డి సంజీవయ్య — 51% shares ఉంటాయి గవర్నమెంటు ఫ్యాక్టరీగానే ఉంటుంది Instead of Government directly managing it departmentally it will be managed by a Joint Stock Company - Board of Directors వగైరా వ్యవహారం ఉంటుంది ఈ బ్లాక్ glass factory అభివృద్ధి కోసం కొంత డబ్బు ఖర్చుఅయింది ఇప్పుడు వెంటనే నేను చెప్పలేను

## *Manufacture of the Bodies of Jeeps and Motor Vehicles at Hyderabad*

184—

*238 (1737) Q — *Sri S Kasi Reddy* [*Put by Sri S Vemayya*] Will the hon Chief Minister be pleased to to state

(a) whether it is a fact that a factory for the manufacture of the bodies of Jeeps and Motor Vehicles will be established in Hyderabad and

(b) if so when?

*Sri D Sanjivayya* — (a) No Sir

(b) Does not arise

శ్రీ యస్ వేమయ్య – మనరాష్ట్రంలోని పరిస్థితుల దృష్ట్యా ఇది అవసరంగా ప్రభుత్వంవారు భావించి, మనరాష్ట్రంలో దీనిని ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తారా !

శ్రీ డి సంజీవయ్య – దీనిని ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితిలో లేదు అయితే, కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాము—జీపులు కాకపోయినా మోటార్స్, అంటే బస్సులు కాకపోయినా, లారీలకు సంబంధించి body building కు యిక్కడ పెడితే మంచిదని—వారు పరిశీలన చేస్తాం అన్నారు

## *Irrigation Tax from the Girmapuram Ryots*

185—

*206 (1365) Q—*Sri G Nageswara Rao* Will the hon Deputy Chief Minister be pleased to state

(*a*) whether the petition from Sri Ganji Nageswara Rao, M L A, dated 26th March 1960, addressed to the Deputy Chief Minister requesting not to collect the irrigation tax from the Girmapurm ryots, Medchal taluk, Hyderabad district was received,

(*b*) is it a fact that the Patel and Patwaries collected the irrigation tax for the years 1957, and 1958, and

(*c*) if so, the action taken thereon?

*The Deputy Chief Minister* (*Sri K V Ranga Reddy*) —

(a) Yes

(b) Yes

(c) Necessary action against the delinquent village officers is being taken by the Collector of Hyderabad

(ఎ) అందినదండి

(బి) నిజమే

(సి) నేరస్థులైన గ్రామాధికారులపై హైదరబాదు కలెక్టరు తగు చర్య తీసుకుంటున్నాడు

*శ్రీ జి నాగేశ్వరరావు* — గతంలో మంత్రిగారు యిలాగే ఒకసారి చెప్పడం జరిగింది ఆ గ్రామములో విచారణజరిపి వారు కట్టి వున్నట్లయితే మరల వారిదగ్గర తీసుకోమని మంత్రిగారు చెప్పారు అయితే ఆ రెండు సంవత్సరాలలో పటేల్ పట్వారులు పన్నులు వసూలుజేసి కాజేశారు ఆ ఎరువులు ప్రైవేటు ఎరువులని రెవిన్యూబోర్డు నుండి ఆర్డర్సు తెప్పించుకుని ఆవిధంగా చేశారు మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తే, పరిశీలించి రద్దు చేశారు ఆ చెరువులు 9 కుంటలు గవర్నమెంటువి అని ఒక ఆర్డరు వేశారు ఆ రెండు సంవత్సరాలలో పటేల్ పట్వారులు వసూలు చేసిన డబ్బు మరల ప్రజలనుండి వసూలు చేయడం జరిగింది అది విచారణచేసి వారి నుండి వసూలుచేయకుండా చూస్తారా?

*శ్రీ కె వి రంగారెడ్డి* వారివద్ద వసూలు చేయవద్దని అప్పుడే ఆర్డర్ వేశాము ఆంధ్రబోర్డు మెంబరుకు ఇక్కడ చట్టం తెలియక పోవడంవలన ఆ విధంగా జరిగింది నేను స్వయంగా అక్కడకుపోయి అప్పుడువున్న ముఖ్యమంత్రిగారికి వ్రాస్తే అది కాన్సిల్ చేయబడింది ఇంక రైతులనుండి వసులుచేసే సమస్య లేనేలేదు

*శ్రీ బసవ పూనయ్య* చర్య తీసుకోమని వ్రాసిన సంవత్సరం నాలుగు మాసాలకు యిది అమలు జరిగింది దీనికి కారణం ఏమిటి?

*శ్రీ కె వి రంగారెడ్డి* — విచారంలో నేరస్థులకు ఎన్ని అవకాశాలు అవసరమో అన్ని అవకాశాలు యివ్వవలసి ఉంటుంది తొందరపడి శిక్షవేస్తే మీరు నేరస్థులు కాదు, తొందరపడి ప్రభుత్వం శిక్షించిందని' ప్రతిపక్షం వారే అంటారు

మిస్టర్ స్పీకర్ — జరుగుతున్నది క్రిమినలా లేక డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీయా !

*శ్రీ కె వి రంగారెడ్డి* — డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ

## *Minor Irrigation Overseers*

186—

*220 (1554) Q —*Sri S Vemayya* Will the hon Deputy Chief Minister be pleased to state

(a) the distiict wise number of candidates piomoted as Supervisors out of the persons now working as Minoi Iiii gation Overseers in the State in 1959-60 and 1960-61 and

(b) if not, the reasons for the same?

*Sri K V Ranga Reddy* —(a) The particulais foi 1959 are given below —

| *Name of the district* | | *Number of candidates* |
|---|---|---|
| 1 | Srikakulam | 2 |
| 2 | West Godavari | 4 |
| 3 | East Godavaii | 3 |
| 4 | Kiishna | 3 |
| 5 | Guntur | 3 |
| 6 | Nelloie | 9 |
| 7 | Chittoor | 9 |
| 8 | Kurnool | 7 |
| 9 | Annantapur | 5 |
| 10 | Cuddapah | 5 |
| 11 | Visakhapatnam | Nil |

For 1960 the particulars are nil

(b) As the list of Minor Irrigation Supervisois for the year 1959 could be finalised in July 1960, and as the due date for the submission of proposals for inclusion of Minor Iiri gation Overseers in the approved list of Minor Iirigation Supervisors for 1960 had expired by then and as theie aie still 21 candidates in the approved list there was no need for the list for the year 1960

(ఎ) 1959 కై వివరాలు యీ క్రింద ఇయ్యబడ్డాయి

| జిల్లాపేరు | | అభ్యర్ధులసంఖ్య |
|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 2 |
| 2 | పశ్చిమగోదావరి | 4 |
| 3 | తూర్పుగోదావరి | 3 |
| 4 | కృష్ణాజిల్లా | 3 |
| 5 | గుంటూరు | 3 |

| | | |
|---|---|---|
| 6 | నెల్లూరు | 9 |
| 7 | చిత్తూరు | 9 |
| 8 | కర్నూలు | 7 |
| 9 | అనంతపూర్ | 5 |
| 10 | కడప | 5 |
| 11 | విశాఖపట్నం | 11 |

1960 కై వివరములు ఏమీలేవు

(బి) 1959 వ సంవత్సరానికై మైనర్ ఇర్రిగేషన్ సూపర్‌వైజర్ల జాబితా 1960 జులైలో అంతిమంగా రూపొందింపబడి వుండుటవలన 1960కై మైనర్ యిర్రిగేషన్ సూపర్‌వైజర్ల ఆమోదింపబడిన జాబితాలో మైనర్ యిర్రిగేషన్ ఓవర్‌సీర్లను చేర్చుటకై ప్రతిపాదనలు సమర్పించవలసిన తేది అప్పటికే ముగిసిపోయి వుండుటవలన ఆమోదింపబడిన జాబితాలో యింకను 21 మంది అభ్యర్థులు వుండుటవల్లను 1960 సంవత్సరం కోసం జాబితా అవసరం లేక పోయింది

శ్రీ యస్ వేమయ్య — ఈ లిస్టు జిల్లా లెవెల్‌లో అమలును పెట్టినప్పటికి, యిక్కడ బోర్డు లెవెల్‌లోగా గవర్నమెంటు లెవెల్‌లోగాని, విపరీతమైన జాప్యం జరుగుతున్నది ఇప్పటికి కూడా ప్రమోషన్ రాని కేసులు అనేకం వున్నాయి కనక మంత్రిగారు యీ విషయంలో దర్యాప్తుచేసి, వాటిని వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు!

శ్రీ కె వి రంగారెడ్డి — 1959-60 గురించి అడిగారు కాబట్టి చెప్పాను 1961 నుండి అది అమలుజరగతూ ఉండవచ్చు గౌరవసభ్యులు ప్రత్యేకంగా అడిగితే 61వ సంవత్సరంయొక్క సమాచారంకూడా తెప్పించి చెబుతాను

శ్రీ యస్ వేమయ్య — ఇప్పుడు మంత్రిగారు వారి ప్రమోషన్సగూర్చి చెప్పారు ప్రమోషన్సమాట దేవుడెరుగు వారు జిల్లా పరిషత్తుల క్రింద, ప్రభుత్వం క్రింద, అని అయిదారు మాసాలుగా వారికి జీవితాలు రావడంలేదు అటువంటి కేసులు నెల్లూరుజిల్లాలో వున్నాయి అది గవర్నమెంటు లెవెల్‌లో పెండింగగా వున్నట్లు తెలుస్తున్నది దానిని దర్యాప్తుచేసి, వెంటనే వారికి జీతాలు యిచ్చే ఏర్పాట్లు [illegible]!

శ్రీ రంగారెడ్డి - ఆభోగట్టా నావద్దలేదు ప్రత్యేక ప్రశ్నవేస్తే భోగట్టా తెప్పించి ఆలోచిస్తాను

శ్రీ బసవ మానయ్య — ప్రశ్న రాష్ట్రం మొత్తానికి సంబంధించి అడిగితే

ఒక్క ఆంధ్ర ప్రాంతాని సంబంధించి మాత్రమే జవాబు చెప్పారు తెలంగాణా గూర్చి చెప్పలేదు

శ్రీ కె వి రంగారెడ్డి — తెలంగాణా జిల్లాలలో యీ పద్ధతిలేదు

### *Land Revenue Receipts*

187

*236 (1714) Q —*Sri S Kasi Reddy [Put by Sri S Vemayya]* Will the hon Deputy Chief Minister be pleased to state

(a) whether the Government decided to issue a printed receipt bearing stamp of the taluk office to every ryot for payments of the land revenue assessment and

(b) if so, when?

*Sri K V Ranga Reddy* —(a) Yes

(b) In G O Ms No 2352, Revenue dated 23—12—1960 orders have already been issued in the matter and a copy of the order has been placed on the Table of the House on 2-3-1961

(ఎ) అవును

(బి) 18 12 60 తేదీగల Ms No 2352 రెవిన్యూ G O లో యీ విషయమై ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి ఆ ఉత్తర్వునకలు 2 3 1961 వ తేదీన సభాసమక్షమున వ్రాయబడినది

శ్రీ యస్ వేమయ్య — ఈ రశీదు ఫారములో చాల columns వున్నందు వలన, బహుశా గ్రామోద్యోగులు యివ్వడంలేదనుకుంటాను రశీదు ఫారం యివ్వాలంటే చాలా కాలం పడుతుందని refuse చేస్తున్నారు దానిని అవరోధించడానికి ప్రభుత్వం వారేమైనా ఆలోచించారా ?

శ్రీ కె వి రంగారెడ్డి — ఎక్కడయినా ఆ విధంగా చేయకపోతే తప్పకుండా ఆ విధంగా చేయిస్తాం, అయితే అటువంటి complaint ఎక్కడ నుండి రాలేదు

శ్రీ యస్ వేమయ్య — ఈ విధంగా యివ్వడంలేదని నేను రెవిన్యూబోర్డు మెంబర్ గారికి, మంత్రిగారికి వ్రాసివున్నాను దీనినిగూర్చి దర్యాప్తు చేయిస్తారా

శ్రీ కె వి రంగారెడ్డి - తప్పకుండా అమలుజరిపిస్తాం

శ్రీ వి గోపాలరెడ్డి (సత్యవేడు జనరలు) —గవర్నమెంటు ప్రెస్సు నుంచి రసీదు పుస్తకాలు సప్లయి కావడంలేదు కలెక్టర్లు వ్రాసుకుని వ్రాసుకుని చీకాకై పోతున్నారు రసీదు పుస్తకాలను అక్కడనే ప్రింటుచేసి సప్లయి చేయవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి —పటేల్ పట్వారీల దస్తరాల నమూనాల కలెక్టర్లే ప్రింటుచేసి ఇవ్వడానికి అనుమతి ఇచ్చాము వాటి విషయమై మాకు ఎక్కడనుంచి కంప్లైయింట్స్ రాలేదు వస్తే తప్పకుండా కలెక్టర్లు ప్రింటు చేయడానికి అనుమతి ఇస్తాము

శ్రీ ఎస్ కె లింగం (నందికొట్కూర్ జనరలు) —రెడ్డి కరణాలు రసీదులు ఇచ్చేటపుడు పెద్ద చిక్కు వస్తున్నది 500 ఎకరాలకు ఒకటే సర్వే నెంబరు ఉంటుంది అందులో అనేక మంది ఉంటారు వారు ఒకరి తావునే నాలుగు రకాలైన ఎన్నులను వసూలు చేయడానికి అవకాశం ఉంది వెంటనే సబ్ డివిజన్ చేస్తే రైతులకు కరణాలకు బాధ వుండదు అన్నింటికంటె ముఖ్యంగా రాష్ట్రం లోని భూములను సబ్ డివిజనల్ చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి —500 ఎకరాలకు ఒకటే సర్వే నెంబరును నేను ఎక్కడా చూడలేదు తెలంగాణాకు సంబంధించి పూర్తి వివరాలు నాకు తెలుసు ఆంధ్రలో అంతకంటె మెరుగుగా ఉంటాయి కాని పరిస్థితులు అధ్వాన్నంగా ఉండవని భావిస్తున్నాను సర్వే నెంబరు dry అయితే 8 ఎకరాల వరకు ఉంటుంది wet అయితే ఇంకా తక్కువే ఉంటుంది అటువంటిదేమైనా ప్రత్యేకంగాఉంటే ఆలోచిస్తాము

మిస్టర్ స్పీకర్ —జనరల్ గా సబ్ డివిజన్ చేయిస్తారా అని జాయింట్ పట్టాలను విడదీస్తారా అని

శ్రీ కె వి రంగారెడ్డి —500, 600 ఎకరాలు ఒకే నెంబరులో ఉన్నాయం టున్నారు జాయింట్ పట్టాలను విడదీసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది

ఒక గౌరవసభ్యుడు —జమీందారీలను రద్దుచేసి 10 11 సంవత్సరాలైనది అక్కడ ఇంకా కామన్ రసీదులపైనే ఇస్తున్నారు దానివల్ల రైతులకు శ్రేయస్సు కాదు ప్రభుత్వానికి శ్రేయస్సుకాదు ఇంతవరకు కంప్లైయింట్స్ ఇవ్వలేదని మంత్రిగారు అంటున్నారు కాని ప్రతిసారి శాసనసభలో రసీదుల forms కావాలని తహసీల్దారు ఆఫీసులో ముద్రలు కావాలని చెబుతూనే ఉన్నాము మేము చెప్పిందంతా వృథా అయిపోతున్నదా అని మనవి చేస్తున్నాను

శ్రీ కె వి రంగారెడ్డి—ఎప్పుడో చెప్పలేదు గత శాసన సభ సమావేశం లోనే ఇది అంగీకరించబడ్డది గత శాసనసభ చివరి దినాలలో ఈ forms సభ వారి మేజాపై పెట్టబడ్డవి అప్పటికప్పుడే ఇవ్వటానికి ఎన్ని సంవత్సరాలనుంచో అయితే ఇవి వర్తించదు ఇప్పుడే ఇది అంగీకరించబడ్డవి దానిం చట్టం కూడా అయినది ఒంటరికి అర్జీలు అచ్చి నమూనాలు పంపాము మొదట కిస్తీకి సామాన్య మైన ఫారంమీద రసీదులు ఇస్తారు రెండవ కిస్తీకి చాల వివరాలతో ఇస్తారు రైతు ప్రభుత్వాన్ని ఏ వివరం అడుగనక్కర లేకుండానే అవసరం అయితే ప్రభుత్వంలో పొరపాటు ఉంటే తానే సరియైన లెక్కలు చెప్పే విధంగా రసీదు నమూనా చేయబడ్డది అటువంటి రసీదు ఈ సంవత్సరమునుంచే ఇస్తారు దాని వల్ల ముందున్న చిక్కులు తొలగి పోతాయి

శ్రీ ఎస్ కె లింగం—ప్రభుత్వం దయతో చిన్న కారు రైతులకు ఉపయోగ పడాలని అనేకమైన అప్పులను మంజూరు చేస్తున్నారు సబ్ డివిజన్ కాని కారణం చేత నూటికి 70 మంది సన్నకారు రైతులకు లోన్సు దొరకుటలేదు అందుచేత నూటికి 70 మందిగా వుండే సన్నకారు రైతులకు వసతులు కలగాలంటే వెంటనే సబ్ డివిజన్ చేయించవలసి ఉంటుంది 20, 30 సంవత్సరాలవరకు కష్టంలేకుండా ఉంటుంది అందుకు వెంటనే చర్య తీసుకుంటారా ?

శ్రీ కె వి రంగారెడ్డి—నాకు అర్థంకాలేదు

మిస్టర్ స్పీకర్—సబ్ డివిజన్ లేకపోబట్టి జాయింటు పట్టాలవల్ల ఎవరికి అప్పులు దొరకడంలేదు సబ్ డివిజన్ వెంటనే చేయిస్తారా అంటారు

శ్రీ కె వి రంగారెడ్డి—జాయింటు పట్టాలు విడదీసె విషయం ప్రభుత్వ ఆలో చనలో ఉంది సాధ్యమైనంత త్వరలో జరుగుతుంది

శ్రీ పి రాజగోపాల నాయుడు—ఇప్పటికే జాయింటు పట్టాలవల్లనే సబ్ డివిజన్ లేక రసీదులు ఇవ్వడం కష్టంగా ఉంటోంది అంటున్నారు ఇప్పుడు క్రొత్తగా సర్వే చేసేచోట్ల విడిగా పట్టాలు ఉంటున్నవికూడ నాలుగైదు పట్టాలు చేర్చి జాయింటు పట్టాలు ఇస్తున్నారు దానివల్ల ఇంకా ఇబ్బంది కలుగు తోంది వీటినికూడా సబ్ డివిజన్ చేయించడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి—జాయింటు పట్టా అంటే ఇద్దరు ముగ్గురికి కలిపి ఒక పట్టా ఇవ్వడమా, లేక మూడు నాలుగు నెంబర్లు కలిపి ఒకే పట్టా ఇవ్వడమా ?

శ్రీ పి గోపాలరెడ్డి—ఇద్దరు ముగ్గురిని చేర్చి—

శ్రీ పి రాజగోపాల నాయుడు—పాత పైమాయిష్ నెంబర్లను నాలుగైదు చేర్చి ఒక సర్వే నెంబరుగా చేస్తున్నారు

మిస్టర్ స్పీకర్ -జాయింటు అంటే ఏమిటి—నలుగురు ముగ్గురికి ఇవ్వ డమా

శ్రీ వి రాజగోపాల నాయుడు -ఒకే పట్టాను నలుగురు పేర్లతో ఇవ్వడం

శ్రీ కె వి రంగారెడ్డి -అట్లా చేయకుండా చర్య తీసుకుంటాము ఎక్కడ అవుతోందో చెప్పండి

మిస్టర్ స్పీకర్ - General question చాల చోట్ల ఉంది ప్రతిచోటా జాయింటు పట్టాలున్నాయి

శ్రీ వి రాజగోపాల నాయుడు -సర్వే చేయడంలో defective policyని adopt చేస్తున్నారు అక్కడ ప్రత్యేకంగా పట్టాలు పెట్టుకుని విడిగా ఉన్నారు దానిని సర్వే చేస్తే సులభంగా ఉండేది విడిగా ఉన్నవాళ్లను జాయింటు చేయడంవల్ల ఇంకా కాంప్లమెంట్ చేస్తున్నారు సర్వే చేయడంలో ఈ పద్ధతిని మార్చడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి -సర్వే చేసేటప్పుడు రెండు నంబర్లకు కలిపి ఒకే జాయింటుపట్టా ఇచ్చేపద్ధతి ఎక్కడాలేదు ఒకరికి కొంత భూమివుంటే ఆయనకు ఇద్దరో ముగ్గురో కుమాళ్లు వుంటే ఆయన గతించిన తరువాతకూడా జాయింటు పట్టాగా ఉంటుందికాని సర్వే చేసినపుడు A, B C లను కలిపి జాయింటు పట్టాగా చేసినది నాకు తెలియదు ఒకవేళ్ల ఎక్కడైనా చేస్తే ఇప్పుడున్న జాయింటు పట్టాలనే తొలగించేటప్పుడు క్రొత్తగా జాయింటు పట్టాలను చేయడమనేది ఆక్షేప ణీయమైన విషయమే అట్లాఉంటే వివరాలు తెలుసుకుని తప్పకుండా ప్రయత్నం చేస్తాము

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు (వడమల్పేట) —నాయుడుగారు చెప్పినది నిజమే సర్వే చేసేటప్పుడు ఒక బ్లాకుగా తీసుకుంటున్నారు ఇదివరకు ఫైమా యిష్ నంబర్లు జమీందారీ ఏరియాలో ఉండేవి ప్రత్యేకంగా రైతులు అనుభ విస్తూండేవారు' బ్లాకు సర్వేచేస్తూ బ్లాకున కంతకు ఒకే సర్వే నెంబరు ఇచ్చేస్తారు ఆ సర్వే నెంబరులో ఎంతమంది ఉన్నారో వారందరికీ కలిపి జాయింటు పట్టా ఇస్తారు

మిస్టర్ స్పీకర్ -ఇది మరీ worse అయినదే వెనుకటికంటె?

శ్రీ కె వి రంగారెడ్డి -జాయింటు పట్టాలను తీసివేయాలని ఎప్పటినుంచో కోరుతున్నారు ఇప్పుడూ కోరుతున్నారు ప్రభుత్వంకూడా తీసివేయాలనే ఆలో చిస్తున్నది అటువంటప్పుడు క్రొత్తగా జాయింటు పట్టాలను ఇవ్వడం అనేది ఆక్షేపణీయమని అంగీకరిస్తాను నేను తెలుసుకుని అట్లా చేయకుండా ప్రయత్నం చేస్తాను

*Tanks Breached in Nellore District*

188—

*97 (1559) Q —*Sri S Vemayya* Will the hon Minister for Public Works be pleased to state

(a) the number of tanks breached during the heavy rains in November, 1960 in Nellore district, and

(b) (*i*) number of tanks repaired so far, (*ii*) yet to be repaired out of clause (a)?

*The Minister for Public Works* (*Sri A Satyanarayana Raju* —(a) 78

(b) The Sub Divisions sanctioned in G O Ms No 3206 PW, dated 13-12-60 were formed in the first and 2nd week of January 1961 and they are attending to the preparation of estimates etc and the other field work Hence it is too early to expect completion of repairs to the tanks

(ఎ) 78 చెరువులు

(బి) ఈ చెరువులు మరమ్మత్తు చేయుటకుగాను 13–12–60 తేదీగల 3206 పి డబ్ల్యు డి జీ వో లో ఒక సబ్ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగింది వారు మరమ్మత్తు ప లు ఎస్టమేట్లు తయారుచేస్తున్నారు కాబట్టి ఎన్ని చెరువుల మరమ్మతులు పూర్తి అయినవో వాటి వివరాలతో కూడిన వ్యవహారం ఇపుడు నేను త్వరలో చెప్పడానికి సాధ్యం కావడంలేదు

శ్రీ ఎస్ వేమయ్య –చాల కాలమైనది ఎన్నిచెరువులు ఇప్పటివరకు రిపేరు అయినాయి? డబ్బు ఎంతవరకు మంజూరు చేశారు? ఎంతవరకు ఖర్చు చేశారు? ఎంతవరకు వచ్చింది వ్యవహారం?

శ్రీ ఎ సత్యనారాయణరాజు –చెప్పడానికి ఎక్కువ వివరాలు కావలసి ఉన్నాయి నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు మొత్తంమీద వివరాలు ఇవ్వగలను కాని పొడుగైన సూచి ఉంది మొత్తంమీద 445 వేల రూపాయలకు వచ్చింది ఇంకా రావలసిఉంది

శ్రీ ఎస్ వేమయ్య సబ్ డివిజన్ ఫార్మేషన్ అంటున్నారు తెగిపోయిన చెరువులు 78 ఉన్నాయి ఇంకా కొన్ని జమిందారీ ఏరియాలలో లెక్కలోనికి రాకుండా ఉండవచ్చును,

[illegible] ఎన్ని [illegible] మంజూరు చేస్తాం అంటున్నారు,

శ్రీ ఎన్ వేమయ్య — అవసరమైతే స్పెషల్ స్టాఫ్‌ను వేసి రిపేరు చేయించి నట్లయితే రైతులకు లాభం ఉంటుంది ఇటువంటి కార్యక్రమం తీసుకోడానికి ఆర్డర్సు పంపిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు — ఆలోచన లేదు కార్యమే జరుగుతోంది ఇప్పుడుకూడా

### *Vengalapuram Project*

189—

*146 (1814) Q —*Sri G Yellamanda Reddy* (*Kanigiri*) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether there is any proposal to take up the Vengala puram Project on Paleru near Yeruvaripalli, in Kanigiri taluk Nellore district, and

(b) if so, when?

*Sri A Satyanarayana Raju* —(a) No, Sir

(b) Does not arise.

(ఎ) లేదు

(బి) ఉత్పన్నం కాదు

శ్రీ జి యల్లమందా రెడ్డి — ఎప్పుడు లేదు ? ఇన్వెస్టిగేషన్ జరిగింది చీఫ్ ఇంజనీరు ఆఫీసు నుంచీ వచ్చినట్లు తెలుస్తోంది ఎప్పుడు తీసుకోడం ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు — నెల్లూరు జిల్లాలో కనిగిరి తాలూకాలో ఏరువారి పల్లె వద్ద పాలేరు నదికి అన కట్ట కట్టే ఆలోచన లేదని నేను చెప్పిన దానికి అర్థం కనిగిరి తాలూకాలోనే ముద్దపాడు వద్ద పాలేరు నది మీద వెంగళాపురం ప్రాజెక్టు కట్టే ఒక ప్రతిపాదన ఉన్నది దానికి సవిస్తరమైన పరిశీలన మంజూరు చేయబడింది తయారుచేయ బడిన ప్లాను అంచనాలు స్థానికాధికారులు తుది పరిశీలన చేస్తున్నారు రాగానే అడిగితే ఇస్తాను

### *Shutters to Hazipuram Project in Kanigiri Taluk*

190—

*147 (1815) Q —*Sri G Yellamanda Reddy* Will the hon Minister for Public Works be pleased to state .

(a) whether there is any proposal to have shutters for the anicut of supply channel to Hazipuram Project in Kanigiri taluk, Nellore district and

(b) if so, when the work will be taken up?

*Sri A Satyanarayana Raju* --(a) Yes, Sir

(b) It is too early to say

(ఎ) అవును

(బి) ఈ విషయం ఇంకా ప్రతిపాదన దశలోనే ఉన్నది పని ఎప్పుడు ప్రారంభించేది ప్రస్తుతం చెప్పడానికి వీలులేకుండా ఉంది

శ్రీ జి యల్లమందారెడ్డి — ఈ సప్లయి ఛానెల్‌కు ఆరు లక్షలు ఖర్చుచేసి పదు ఎనిమిది సంవత్సరాలైనది ఇంతవరకు ప్రయోజనం కలుగలేదు దీనిమీద betterment tax కూడా వసూలు చేస్తున్నారు మంత్రిగారు శ్రద్ధతీసుకుని పని ప్రారంభించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణ రాజు — ఆనకట్టకు షట్టర్సు అమర్చడానికి చెరువు సప్లయి ఛానెల్ వెడల్పు చేయడానికి ఆలోచనలో ఉందని మనవి చేశాను ఈ ప్రతిపాదన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వద్ద మాత్రమే ఉంది పని ఎప్పుడు తీసుకునేది చెప్ప లేకుండా ఉన్నాను ప్రస్తుతానికి ఇంతే నేను చెప్పగలిగేది

## *Supply of water from Paleru to Mopad Reservoir in Kanigiri Taluk*

191—

*149 (1817) Q -*Sri G Yellamanda Reddy* Will the hon Minister for Public Works be pleased to state

(a) whether the Government propose to investigate a scheme for supplying water from Paleru to Mopad Reservoir in Kanigiri taluk, Nellore district, and

(b) if so, the details of the scheme ?

*Sri A Satyanarayana Raju* —(a) Yes, Sir.

(b) The proposal contemplates construction of an anicut and excavation of a supply channel to feed Mopad Reservoir with the waters of Paleru river at a cost of about Rs 1,07,93,000 including direct and indirect charges When executed the scheme is expected to benefit an avacut of 2500 acres yielding a return of 0.31%. It is also possible to feed the Mopad

Reservoir from the Nagarjunasagar Right Canal when the second phase of that Project is taken up

(ఎ) అవును

(బి) మోపాడు రిజర్వాయరును పాలేరు నది నీటితో నింపడానికి సుమారు 1,07,93,000రూపాయల ఖర్చుతో ఒక ఆనకట్ట కట్టడానికి సప్లయి ఛానెల్ త్రవ్వడానికి ఈ పథకం ఉద్దేశం ఇది పూర్తి అయినప్పుడు 2500 ఎకరాలకు ఆయకట్టు అభివృద్ధి అవుతుంది నాగార్జున సాగర్ రెండవ దశ తీసుకున్నప్పుడు కుడి కాలువ నుండి మోపాడు రిజర్వాయరు నింపడానికి సాధ్యం అవుతుంది

శ్రీ జి యల్లమందారెడ్డి — నాగార్జున సాగర్ రెండవ దశ వచ్చినప్పుడు ఈ సప్లయి ఛానెల్ను తీసుకునే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? భవిష్యత్తులో దానివల్ల ఆర్థికంగా నష్టం ఉండదు కాబట్టి వెంటనే తీసుకోడానికి యోచన చేస్తారా?

శ్రీ ఎ సత్యనారాయణ రాజు — పరిశీలన పూర్తి అవుతోంది అందుచేత దాని వివరాలు వచ్చిన తరువాత మరల ఆలోచించి నాగార్జున సాగర్ రెండవ దశలో చేర్చడానికి వేచి ఉండడమా లేక వెంటనే తీసుకోవడమా అనే విషయం సలహాలు తీసుకుంటాము నిపుణుల సలహాల ప్రకారం చేస్తాము

శ్రీ షేక్ మహ్బూలా సాహెబ్ (ఉదయగిరి) — పాలేరు నుండి మోపాడు రిజర్వాయరుకు సప్లయి ఛానెలు తీయడానికి 11 మైళ్లు మాత్రమే చాలదు 11 మైళ్ల కాలువ త్రవ్వడానికి ఇప్పుడు వేసిన అంచనాలు చాలా పొరపాట్లుగా ఉన్నాయి దీనిని గురించి మంత్రి గారికి ఫిబ్రవరి 14 వ తేదీన నెల్లూరులో మంత్రి గారికి మనవి చెసి గ్రామస్థుల అర్జీని ఇచ్చాను Detailed investigation జరిపించాలని కోరుతున్నాను 12 వేల చిల్లర ఆయకట్టుకు 7 వేల ఎకరాలకు మాత్రమే ఇస్తున్నారు అంచనాలు సరిగా లేవు catchment area సరిగా లేదు Detailed investigation చేయాలని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ సత్యనారాయణరాజు — ఈ విషయం తమకు ఇంకా ఏమి మనవి చేయాలి గౌరవ సభ్యులు చెప్పేది సాంకేతిక నిపుణులు, ప్రవీణులు చేసిన పరిశీలన సరియైనది కాదని వారు ఇచ్చిన లెక్కలు సరియైనవి కాదని గౌరవ సభ్యుల అభిప్రాయంతో ఏకీభవింప జాలని వారిలో నేను మొదటి వాణ్ణి

శ్రీ డి కొండయ్య చౌదరి కనిగిరి, మోపాడు చెరువు జిల్లాలోని పెద్ద చెరువులలో రెండవది దీనికి catchment area తక్కువ చెరువు పెద్దది 14 వేల ఎకరాలకు సాగుబడి అవుతుంది నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఫలితం వస్తుంది పాలేరు కాకుండా నేరెళ్ల వాగు ఒకటి ఉంది దానికి ఇంత ఖర్చుకూడా కాదు

ఇదివరకు చీఫ్ ఇంజనీరు గారితో మాట్లాడితే 10 లక్షల కంటే ఖర్చు కాదని అన్నారు ఏదైనా పెద్ద అంచనా వేస్తే తాత్కాలికంగా shelve అయిపోతుంది నేరేళ్ల వాగునుంచి నీరు తీసుకోడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణ రాజు – గౌరవ సభ్యుల సలహాలు విలువ అయినవి కావచ్చును నేను సాంకేతిక నిపుణుడను కాకపోవడం వల్ల అకస్మాత్తుగా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకుండా ఉన్నాను గౌరవ సభ్యులు ఇచ్చిన విషయాన్ని స్వీకరిస్తున్నాను

## *Drainage and Irrigation Facilities at Duvvur Tank Bed in Kovour Taluk*

192—

*167 (1904) Q —*Sri S Vemayya* Will the hon Minister for Public Works be pleased to state

the time by which the drainage and irrigation facilities to the lands assigned to the political sufferers and landless poor at Duvvur Tank bed, Kovvur Taluk, Nellore District will be finalised ?

*Sri A Satyanarayana Raju* —The Collector suggested certain alterations on the proposals formulated by the Superintending Engineer and the alterations are now under examination with the local Officers As soon as the Collectors concurrence is received the proposals will be finalised

సూపరింటెండింగ్ ఇంజనీరు రూపొందించిన ప్రతిపాదనకు జిల్లా కలెక్టరు కొన్ని మార్పులు సూచించారు అవి స్థానికాధికారుల పరిశీలనలో ఉన్నాయి కలెక్టరు ఆమోదం రాగానే ఆ ప్రతిపాదనలు చేపడదామను కుంటున్నాము

శ్రీ ఎస్ వేమయ్య – ఈ ప్రతిపాదన దగ్గర దగ్గరగా 10 సంవత్సరాల నుంచి pending గా ఉంటోంది ప్రభుత్వ లెవెల్ లో కాకపోయినా అనేక స్థాయీలలో ఉంటూ వచ్చింది సంవత్సరం క్రితం శాంక్షన్ అయిందని చెప్పారు Bund formation అయితేనే ఎక్కువ భాగం సాగుబడి అవుతుంది మంత్రిగారు దర్యాప్తు చేయిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణ రాజు — క్రిందటిసారి చెప్పినట్లు నాకు జ్ఞాపకం ఉంది దానిపై కలెక్టరు కొత్త సూచనలు చేయడంవల్ల కొంచెం ఆలస్యం అయినది ఆలస్యం లేకుండానే త్వరగానే కార్యం పూర్తి కావడానికి ప్రయత్నం చేస్తాము

## Seats in the Secondary and Higher Elementary Training Schools

193—

*50 (1498) Q—*Sri Vavilala Gopalakrishnayya [Put by Sri Basava Manayya]* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether it is a fact that there was no sufficient time to send the applications for seats in the Secondary and Higher Elementary Training Schools according to the Notification of the Regional Deputy Director dated 23rd July 1960, and

(b) if so whether the time was extended sufficiently for submitting the application ?

*The Minister for Education and Transport (Sri S B P Pattabhi Rama Rao)* —(a) The answer is in the negative

(b) Does not arise

## Pay Scales of the Teachers

194—

*67 (1331) Q—*Sri B Sankaraiah [Put by Sri S Vemayya]* Will the hon Minister for Education and Trans port be pleased to state

(a) whether the question of increasing the pay scales of the teachers has come under discussion at the conference of the State Education Ministers held in November, 1960 under the chairmanship of the Union Minister for Education

(b) if so, the extent to which it has been decided to increase the same,

(c) whether the Central Government will give any aid to the State Government towards the enhancement of the same, and

(d) whether the episode of some teachers seeking employ ment to the attenders' job, has been brought to the notice of the Ministers at the said conference ?

*Sri S B P Pattabhi Rama Rao* —(a) The answer is in the affirmative

(b) (c) and (d) No final decisions were taken It is not desirable to divulge the details of discussions

శ్రీ ఎస్ వేమయ్య — ఉపాధ్యాయుల జీతాల పెంపుదలకు ప్రభుత్వంలో సూచనలు ఏమైనా ఉన్నాయా? మన ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి ఏమైనా సూచించారా?

శ్రీ ఎస్ బి పి పట్టాభి రామారావు — మనం పెంచుతూనే వచ్చాం మిగిలిన రాష్ట్రాలతో compare చేస్తే చాలా పెంచాము ఈ మధ్యనే ఎంతో పెంచాము

శ్రీ జి నాగేశ్వరరావు (రాజోలు) — పే కమిటీ రిపోర్ట్సుల ప్రకారం ఉపాధ్యాయులందరికీ 1958 నవంబరు నుంచి జీతాలు ఇచ్చినట్లేనా? ఇంకా బకాయిలున్నాయా?

శ్రీ ఎస్ బి పి పట్టాభి రామారావు — ఎక్కడైనా లిస్టులో బకాయిలుంటే మా దృష్టికి తేండి మా దృష్టిలో లేవు

శ్రీ వి గోపాలరెడ్డి — మద్రాసు మైసూరు రాష్ట్రాలలో వుండే రీతిగ ఉపాధ్యాయుల జీతాలను పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? ఇపుడు petails divulge చేయడం మంచిది కాదు అన్నారు మద్రాసు మైసూరు రాష్ట్రాలకు అనుసరించి అయినా పెంచుతారా?

శ్రీ ఎస్ బి పి పట్టాభి రామారావు — అన్ని విషయాలను compare చేయడానికి సాధ్యం కాదు తక్కిన రాష్ట్రాలతో కొన్ని విషయాలలో వారు చేసి ఉండవచ్చును మరికొన్ని సదుపాయాలు మనం చేసి ఉండవచ్చును comparative గా ఏమైనా teachers lot improve చేయాలనే చూస్తున్నాము ప్రభుత్వ ఆశయమదే

## *Pay for the Sweepers in the Primary Schools*

195--

*259 (1374-0) Q —*Sri Basava Manaiah* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) is it a fact that Rs .0 per month are being given or sweepers in primary schools, and

(b) is it a fact that an application was received by the Secretary to Government Education Department on 23rd August 1960?

*Sri S B P Pattabhi Rama Rao* —(a) The answer is in the affirmative.

(b) The answer is in the negative

శ్రీ బసవమానయ్య — పాఠశాలల్లో వుండే sweepers కు రు 2 నుండి రు 10 లు వరకు ఇస్తున్నారు సెక్రటరీగారికి దరఖాస్తు ఇవ్వడంలేదు అన్నారు మంత్రిగారికికూడా రెండు మూడు సార్లు ఇచ్చాము Full time పని చేయించుకుని part time workers గా treat చేస్తున్నారు హనుమంతరావు కమిటీ సిఫార్సుల ప్రకారం రెండు మూడు రూపాయలకు అర్థం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ ఉపన్యాసం ఏమైనా అర్థం అయినదా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు నాకు అర్థం కాలేదు

శ్రీ బసవమానయ్య Sweepers కు 10 రూపాయలు జీతం ఇస్తున్నారని ప్రభుత్వంవారే ఒప్పుకున్నారు హనుమంతరావు కమిటీ రిపోర్టులో రు 10 లు స్కేలు లేదు రెండు రూపాయలనుంచి పది రూపాయలవరకు ఇస్తున్నారు ఇది తక్కువ జీతం

మిస్టర్ స్పీకర్ మీరు అడిగింది రు 10 లు ఇస్తున్నారా అన్నారు ఇస్తున్నాం అన్నారు రెండో మాటే లేదు

శ్రీ బసవమానయ్య Full time గా పని చేయించుకుని part time workers అని నోటీసు ఇస్తున్నారు పది సంవత్సరాలనుంచి వారు పని చేస్తు న్నారు వారి జీతం ఎక్కువ చేస్తారా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు కొన్ని స్కూల్సులో తెలంగాణాలో ఒక గంట ప్రొద్దుటవచ్చి ఊడ్చి పోవడానికి జీతం ఇస్తున్నారు ఆ సదుపాయం కోసమే పదిరూపాయలు ఇస్తున్నారు కొన్ని స్కూల్సులో ఆ arrangement లేదు ఉన్నది continue చేస్తున్నాము వారికికూడా regular scales ఇవ్వాలంటే సాధ్యం కాదు

## *Radio Receiving Station at Tirupathi*

196—

*30 (1698) Q—*Sri S Kasi Reddy [Put by Sri S Vemayya]* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) whether the Central Government has been requested by the State Government for establishing a Radio Receiving Station at Tirupathi, and

(b) if so, the reply given by the Central Government thereto ?

*The Minister for Planning and Information (Sri P Ranga Reddy)* —(a) No Sir

(b) Does not arise

శ్రీ యస్ వెమయ్యా మన అవసరం ఉంది కాబట్టి దాని దృష్ట్యా సెంట్రల్ గవర్నమెంటుతో ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి రంగారెడ్డి తిరుపతిలో ఏమీ లేదు కడప దగ్గర 20 K W Medium Wave Transmitting Station విశాఖపట్టణం దగ్గర 10 K W Medium Wave Relay Transmitter పెట్టడానికి నిర్ణయం జరిగింది పనికూడా జరుగుతోంది

*Lessees of the Antharvedi Devasthanam*

197—

*2ర (1665) Q—*Sri A Venkatrama Raju [Put by Sri G Nageswara Rao]* Will the hon Minister for Endowments and Co operation be pleased to state,

(a) whether it is a fact that the lessees of the Antharvedi Devasthanam, Rajole Taluk, East Godavari District were also included among the newly appointed trustees of the said Devasthanam,

(b) if so whether the said appointments of the lessees as trustees are not illegal, and

(c) the reasons for appointing them?

*The Minister for Endowments and Co operation (Sri K Chandramouli)* —(a) Sri Bellamkonda Sreeramulu alias Baburao one of the five trustees to Sri Lakshminarasimhaswamy temple at Antervedi of Rajole taluk in East Godavari District is in possession of Ac 1-60 cents of land as a lessee, haring occupancy right in the land

(b) According to the provisions contained in the Madras Hindu Religious and Charitable Endowments Act 1951 and the rules framed thereunder, the appointment of a lessee as a trustee is not illegal

(c) His appointment as trustee is considered desirable in the interest of the temple

శ్రీ జి నాగేశ్వరరావు -అధ్యక్షా అంతర్వేది దేవస్థానం భూములు ఎవరైతే కౌలు చేస్తున్నారో ఆ గ్రామంలో పలుకుబడిగల వ్యక్తిగా ఉండికూడా అటు

వంటి వారిని ట్రస్టులలో ఒక మెంబరుగా వేస్తే ట్రస్టీపని ఒంటుపడి సొంత ఉపయోగాలకోసం ట్రస్టీపనులన్నీ ఉపయోగపడుతాయి అటువంటి గ్రామాలలో పలుకుబడిగల వ్యక్తులను కౌలుదైతులై ఉన్నవారిని ట్రస్టుయిగా చెర్చకుండా ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్ పలుకుబడిగల వారిని వద్దంటారా ఒక ఎకరం మాత్రమే ఉందన్నారు

శ్రీ జి నాగేశ్వరరావు ఒక ఎకరమే ఉంది అయినప్పటికీ ఆ గ్రామంలో చుట్టుప్రక్కల పలుకుబడి ఎంతో ఉంది అంటే మామూలు పలుకుబడి కాకుండా ట్రస్టీస్ యొక్క పని దుర్వినియోగం అయేటట్లు పలుకుబడి ఉపయోగపడుతోంది అటువంటి వ్యక్తులను ట్రస్టీలుగా పెట్టకుండా ఉంటారా?

శ్రీ కె చంద్రమౌళి దానికి అర్థం కనపడడంలేదు

మిస్టర్ స్పీకర్ -నాకు అర్థం అవుతున్నది యిది పలుకుబడి కలవారిని వేస్తే చాలా పనులుంటాయి కనుక అటువంట వారిని వేయవద్దు అని అర్థమవుతోంది

శ్రీ జి నాగేశ్వరరావు దేవస్థానం భూములకు సంబంధించి ఎకరం

మిస్టర్ స్పీకర్ ఒక ఎకరానికి మాత్రమే కౌలుదారు ఫరవాలేదు మంచివాడు పెద్దమనిషి అన్నారు అందువల్ల ఇక question ఏమీ లేదు

## *New Trustees to the Antharvedi Devasthanam*

198—

*26 (1666) Q—*Sri A Venkatrama Raju [Put by Sri G Nageswara Rao]* Will the hon, Minister for Endowments and Co operation be pleased to state

(a) whether it is a fact that five new trustees have been appointed in the year 1960 for the Antharvedi Devasthanam, Rajole Taluk, East Godavari District,

(b) whether it is a fact that one of the said trustees mis appropriate the funds of the Devasthanam when he was the Chief Trustee,

(c) whether it is also a fact that a notice has been given by the Government directing him to repay the said amount

(d) whether the said amount has been recovered, and

(e) the amount of said money, and when it has been recovered?

*Sri K Chandramouli* —(a) Yes, Sir

(b) No

(c) Does not arise

(d) Does not arise

(e) Does not arise

శ్రీ జి నాగేశ్వరరావు —ఇప్పుడు ఆ డబ్బు ఎంత కాజేశారో శలవిస్తారా?

మిస్టర్ స్పీకర్ —కాజేయలేదంటున్నారు

శ్రీ కె చంద్రమౌళి —కాజేయలేదు కనుక మిగతా ప్రశ్నలు ఉత్పన్నం కావు

## *Marketing Societies*

199—

*6› (1214) Q—*Sri S Kasi Reddy* [*Put by Sri S Vemavya*] Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(a) the number of marketing societies in the various districts in the State,

(b) the value of the goods sold so far by the societies from April 1959 till now, and

(c) the amount of the profit gained or the loss sustained, respectively?

*Sri K Chandramouli* —A statement is placed on the Table of the House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

| Name of the District | Name of the Marketing Societies | Value of goods sold | Profit earned | Loss sustained |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | | Rs Np | Rs Np | Rs Np |
| *Andhra Area* | | | | |
| Srikakulam | 10 | 39,55 636–55 | 15,656–69 | 29,275–20 |
| Visakhapatnam | 3 | 1,46,17,203–96 | 2,99,490–16 | 431–65 |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | Rs Np | Rs Np | Rs Np |
| East Godavari | 26 | 1,34,67 923-14 | 1 44,343-44 | 43,800-77 |
| West Godavari | 10 | 1,14,91'609-76 | 1,00,145-56 | |
| Krishna | 14 | 58,60,059-60 | 31,274-11 | 62 140-92 |
| Guntur | 16 | 92,9[illegible],537-[illegible]8 | 4,01 929-00 | 28 262-00 |
| Nellore | 11 | 32,27 908-74 | 16 61 -83 | 51,158-65 |
| Chittoor | 11 | 39,[illegible]8,349-00 | 7 078-84 | 1,18 890-84 |
| Cuddapah | 10 | 25,92,922-03 | 5 368-48 | 71,219-59 |
| Anantapur | 11 | 13,68,3[illegible]4-25 | 20 520-34 | 24,106-53 |
| Kurnool | 11 | 27,87 060-68 | 40 345-00 | 29,474-92 |
| Total | 133 | 7,25,91,566-19 | 10,32 764-50 | 4,58,761-07 |

*Telangana Area*

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| Medak | 7 | 6,69,192-45 | 15,947-25 | |
| Mahaboob nagar | 11 | 19,96,060-05 | 29,0 4-39 | |
| Kareem nagar | 7 | 17 [illegible]8,986-[illegible]2 | 46,6 6-02 | 4,248-51 |
| Adilabad | 5 | 5,59 317-74 | 11,403-15 | |
| Nizamabad | 5 | 59,63 271-08 | 1,14 539-22 | |
| Warangal | 6 | 2 33,817-26 | 6,193-81 | |
| Khammam | 4 | 5,96,8[illegible]7-74 | 33,019-02 | |
| Hyderabad | 7 | 7,04,995-00 | 6,496-00 | 1,812-00 |
| Nalgonda | 7 | 24,68,781-76 | 1,05,621-88 | |
| Total | 59 | 1,49,51,299-80 | 4,68 930-74 | 6,060-61 |
| Grand Total | 192 | 8 75,42,865-99 | 14,51,695-2[illegible] | 4,64,821-58 |

శ్రీ యస్ వేమయ్య: టేబిలుమీద పెట్టిన స్టేటుమెంటుచూస్తే కృష్ణా జిల్లాలో రూ 62,140 93 నయాపైసలు గుంటూరులో పెద్దమొత్తాలు నెల్లూరులో రూ 51 158 65 నయాపైసలు చిత్తూరులో రూ 1,18,890–84 న పైసలు నష్టాలు అని యీ విధముగా వరుసగా ఉన్నాయి తెలంగాణా ఏరియాలో అట్టే నష్టం కనపడలేదు ఇంత పెద్ద నష్టంవస్తే యికముందు రాకుండా ప్రభుత్వమువారు ఏమి చర్యలు తీసుకున్నారు గతంలో నష్టానికి బాధ్యులైన వారిపై చర్య తీసుకున్నారా ?

శ్రీ కె చంద్రమౌళి కొన్ని కొన్ని సొసైటీలలో అప్పుడప్పుడు నష్టాలు వస్తూఉంటాయి అవి సహేతుకమైన నష్టాలు అయితే ఏ చర్యా తీసుకోకుండా యికముందు రాకుండా ఉండడానికి యితర అవకాశాలు ఏర్పాట్లు చేస్తాం Mismanagement దుర్వినియోగం చేయడంఉంటే, తప్పకుండా individual societies పై enquiry లు జరుగుతున్నాయి అవసరమైన చోట చర్యలు తీసుకుంటారు

శ్రీ వి రాజగోపాలనాయుడు అధ్యక్షా, వసూలు అన్నారు కనుక రెండు మూడు ప్రశ్నలు ఉత్పన్నం అవుతాయి ఎరువులు sale చేయడమేనా, మరేమైనా వసూలు చేశారా? రెండులక్షలు sale చేసినా ఏ విధమైన నష్టంరాకుండా ఉంది కదా మూడు లక్షలు sale చేస్తే 1 18 820 రూపాయలు ఎందుకు నష్టంవచ్చింది Profit earned due to sale loss sustained అంటే అర్థం ఏమిటి? Profit వస్తే loss ఎట్లా వస్తుంది ?

శ్రీ కె చంద్రమౌళి జిల్లాలో ఉన్న మొత్తం సొసైటీలకు కలిపి అడిగారు అన్ని సొసైటీలు మొత్తంమీద ఉంటాయి కనుక కొన్ని సొసైటీలు profitable గా ఉంటాయి కొన్నిటిలో losses వస్తాయి దానికి వేరే అడిగితే ఇవ్వడానికి అభ్యంతరం లేదు

శ్రీ వి రాజగోపాలనాయుడు Loss sustained అటుంచి profit earned లో యిచ్చిన స్టేటుమెంటులో చూస్తే వరంగల్లులో 2,33,815 రూపాయల వ్యాపారం జరిగితే 6,193 రూపాయలు లాభం వచ్చింది అదే చిత్తూరుజిల్లాలో 39,28,848 రు పాయలు వ్యాపారం చేస్తే 7 వేలు లాభం వచ్చింది ఎందుకింత తేడా ఉంది వరంగల్లులో ఎందుకు ఎక్కువ లాభం వచ్చింది? చిత్తూరులో ఎందుకు తక్కువ లాభం వచ్చింది?

శ్రీ కె చంద్రమౌళి వ్యాపారంలో elementary principle వ్యాపారం చేస్తున్నప్పుడు ఎక్కువచేస్తే తక్కువ లాభం రావడం, ఒక్కొక్కప్పుడు తక్కువ

వ్యాపారంమీద ఎక్కువ లాభం రావడానికి అవకాశం ఉంటుంది అనేక factors ఉంటాయి అంతమాత్రంచేత ఒకచోట వచ్చిందికదా అని రెండవచోట equal గా లాభం వస్తుందని చెప్పడానికి వీలులేదు.

శ్రీ వి రాజగోపాలనాయుడు ఎరువుల వ్యాపారం, కమీషను వ్యాపారం ఆట్లాంటది చేసేటప్పుడు నష్టం ఎట్లా వస్తుంది?

శ్రీ కె చంద్రమౌళి ఒక్కొక్కసారి గొడౌన్సులో నిలవఉండడం, చెడి పోవడం, యివన్నీ వారికి తెలియనివా!

శ్రీ డి కొండయ్యచౌదరి – నెల్లూరుజిల్లాలో చేసిన వ్యాపారంలో 50 వేల రూపాయలు నష్టం అన్నారు లాభం 16 వేల రూపాయలు అన్నారు 44 వేల రూపాయలు నష్టం వచ్చింది మొత్తం సొసైటీలమీద సూళ్లూరుపేటలో వరదలవల్ల నష్టం వచ్చినట్లు చూపించరా?

శ్రీ కె చంద్రమౌళి –దాంట్లో figures మాత్రమే అడిగారు వేరేప్రశ్న వేస్తే వారడిగింది చెబుతాను

శ్రీ యస్ వేమయ్య –నష్టాలు వేలలోను, లక్షలలోను ఉన్నాయి వాటిని ఎట్లా భర్తీ చేసుకుంటారు?

శ్రీ కె చంద్రమౌళి –ఒక సొసైటీ కాదు మొత్తం club చేసి జిల్లాలో లక్షరూపాయలు 20 సొసైటీలు ఉంటాయి లాభనష్టాలు ఉంటాయి నష్టావస్తే దానికి కట్టుబాట్లు చేసి ఎక్కువగా నష్టాలను పోగొట్టుకొనడానికై లాభంకోసం ప్రయత్నాలు చేస్తాం అన్నివిధాలా నడవకపోతే అలాంటి సొసైటీలను తీసి పారేస్తారు

శ్రీ వి రాజగోపాలనాయుడు –జిల్లాలలో ఉండే సొసైటీలలో ఎక్కువనష్టం రావడానికి కారణమేమిటో విచారణ జరపడానికి Special Committee of Officers ను వేసి వాటి అభివృద్ధికి ప్రభుత్వం తోడుపడుతుందా?

శ్రీ కె చంద్రమౌళి –కమిటీలు అక్కరలేదు ఎక్కడైతే నష్టాలు వస్తున్నాయో, ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో విచారణచేసి సొసైటీలలో misappropriation చేస్తే వాటిమీద చర్య తీసుకోవడం, individual members మీద చర్య తీసుకోవడం జరుగుతూనే ఉన్నది కొన్ని లోపాలు జరిగితే rectify చేసి సరిచేసి సక్రమమైన మార్గాలలో నడపడం జరుగుతోంది

శ్రీ షేక్ మౌలాసాహెబ్ అధ్యక్షా, బ్లాక్‌మార్కెటులో అమ్మితే మితి మీరిన లాభాలు వస్తున్నవా? నష్టము వచ్చినపుడు సరుకు చెడిపోయి పనికిరాని

దయినపుడు పెలంవేస్తే ఆ ఖాపతుగా నష్టము వస్తున్నదా? లేక తినివేస్తే నష్టము వస్తున్నదా?

మిస్టర్ స్పీకర్ ఒక్కొక్క సొసైటీ గురించి చెప్పడానికి ఏమీలేదు కాబట్టి ప్రతి సొసైటీ గురించి ఆ వచ్చిన ఫోగట్ట నుబట్టి వారు విచారణచేసి తరువాత చూస్తారు

## *Embezzlement of Grains in Grain Banks in Nagarkurnool Taluk*

200—

*83 (2111) Q —*Sri P Mahendranath* [*Put by Sri* E *Chinappa - Mahaboobnagar*] -Will the hon Minister for Endowments and Co operation be pleased to state

(*a*) whether it is a fact that the persons incharge of the grain banks at Vennacherla and Ravipekula Villages, Nagar Kurnool Taluk, Mahbubnagar District, embezzeled the grains and

(*b*) if so, the action taken by the Officers concerned?

*Sri K Chandramouli* -(*a*) There are no grain banks at Vemacherla and Ravipekula villages, and as such the question of embezzelement of the grains of the banks does not arise

(*b*) Does not arise

శ్రీ యస్ వేమయ్య -ప్రత్యేకమైన ప్రదేశాలలో నష్టము జరిగింది, దొంగతనము జరిగించని కాకపోవచ్చు మొత్తముమీద grain bank వ్యాపారము ఏమైన నష్టముగాని, దొంగతనముగాని జరిగినట్లు ప్రభుత్వదృష్టికి వచ్చినదా? వస్తే ఏమి చర్య తీసుకున్నారు?

*Mr Speaker* —Too large a question Kindly sit down

## *Teaching of Handicrafts in the Central Jail Rajahmundry*

201—

*871 Q —*Sri G Suryanarayana* (*Gajapathinagaram - Reserved*) -Will the hon Minister for Finance and Law be pleased to state

(*a*) whether the criminals (both boys and girls), under age of 18 years in the Rajahmundry Central Jail are being trained in any handicrafts,

(*b*) the names of the handicrafts

(*c*) the number of boy and girl trainees respectively

(*d*) the amount spent annually for the said purpose and

(*e*) the yearly income to the Government by sale of the articles prepared by the said trainees?

*The Minister for Finance and Law (Sri K Brahmananda Reddy)* -(*a*) No Sir

(*b, c, d & e*) Do not arise

ఈ ప్రశ్న Juvenile Offenders కు సంబంధించినది వారిని prisons కు పంపించరు Special institutions known as Certified Schools కు పంపిస్తారు. ఇప్పుడు 688 మంది బాలురున్నారు 1 చంపాపేట, హైదరాబాద్ బాలికలకు ముషీరాబాద్ సికింద్రాబాద్ లలోను వున్నవి 688 బాలురు 22 బాలికలు వున్నారు Handicrafts Carpentary, tailoring leather work weaving Cottoning ఇవన్నీ చెపుతున్నారు Boys school కు 2 లక్షల 67 వేల ఖర్చు Girls' Certified School కు 15 వేలు ఖర్చు Boys Certified School కు 14 వేల 228 రూపాయలు handicrafts క్రింద ఖర్చు, Girls Schoolsకు ఏమీ లేదు ఆదాయముకూడ Boys school కు రు 8757 లు Girls School కు ఏమీ లేదు

*మిస్టర్ స్పీకర్* - రాజమండ్రీలో వున్నారా లేదా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి — లేరు Juvenile Offendersను అంతా Certified Schoolsకు తీసుకొని వస్తారు

*శ్రీ యస్ వేమయ్య* - బాలనేరస్థులు మన రాష్ట్రమువారు ఇతర రాష్ట్రాలలో వుండడము జరుగుతోంది అటువంటివారు ఇతర రాష్ట్రాలలో వున్నారా?

*శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి* — అధ్యక్షా వేరు ప్రశ్న వేస్తే బాగుంటుంది Correct information తెచ్చుకోడానికి అవకాశము వుంటుంది ఇదివరకున్న మాట వాస్తవమే వారిని మనము తెచ్చుకొన్నామా లేదా అన్నదానికి వేరేప్రశ్న వేయండి

*Grant for the Hyderabad Municipal Corporation*

202—

*135 (1893) Q -*Sri Kasi Reddy Sri K Ramachandra Reddy* [*Put by Sri S Vemayya*] —Will the hon. Minister for

Municipal Administration, Fisheries and Animal Husbandry be pleased to state

(*a*) whether it is a fact that the Rs 40 lakhs grant sanctioned for the Hyderabad Municipal Corporation 2 years ago has not been paid so far, and

(*b*) if so the reasons therefor?

*The Minister for Municipal Administration and Fisheries and Animal Husbandry (Sri M Narasinga Rao)* —(*a*) The answer is in the negative

(*b*) Does not arise

### *Milk Cold Storage Centres in Vijayawada*

203—

*128 (1767) Q —*Sri S Kasi Reddy [Put by S Vemayya]* — Will the hon Minister for Municipal Administration, Fisheries and Animal Husbandry be pleased to state

(*a*) whether it is a fact that cold storage centres will be started as supplement to the milk supply scheme to be implemented at Vijayawada and

(*b*) whether any decision has been taken regarding the location of the said centres?

*Sri M Narasinga Rao* —(*a*) No, Sir

(*b*) Does not arise

శ్రీ యస్ వేమయ్య - అధ్యక్షా బెజవాడ ముఖ్యమైన పెద్దపట్టణాలలో ఒకటిగావుంది దాని అవసరాన్ని గుర్తించి సరియైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ యమ్ నరసింగరావు There is no proposal to start cold storage centre అక్కడ 4 chilling centres పెట్టాలనే proposals వున్నాయి అవి (1) వీరంకిలాకు (2) పామఱ్ఱు (3) గుడ్లవల్లేరు (4) హనుమాన్ జంక్షన్ ఈ నాలుగు స్థలాలలో 4 సెంటరులు పెట్టాలని proposals వున్నాయి దీని ఉద్దేశమేమంటే the milk collected will be taken to the above centres for chilling and storing before being transported to the proposed milk factory at Vijayawada

### *Fishermen Co operative Society, Vidavalur Village*

204—

*174 (1931) Q —*Sri S Vemayya* —Will the hon Minister for Municipal Administration, Fisheries, and Animal Husbandry be pleased to state

(*a*) whether the Government received the representation dated 15th July 1960 from S Vemayya and Sri B Sankaraiayya, M L As regarding refund of lease amount of Rs 1,842 00 to the Fishermen Co operative Society, Vidavalur village, Kovvur taluk, Nellore district and

(*b*) if so, the action taken thereon ?

*Sri M Narasinga Rao* -(*a*) Yes, Sir

(*b*) A report has been called for from the Director of Fisheries in the matter and it is awaited

దీని తరువాత ఇప్పుడే జవాబు వచ్చింది వీ రిచ్చిన అప్లికేషన్‌లోని సంగతులలో సత్యమున్నదని, వీరు చేపలు పట్టడానికి పోయినారని అందులో నీరు ఎక్కువగా వుండడము మొదలగు కారణాలనుబట్టి కలెక్టరు recommend చేశారు అది రెవెన్యూ బోర్డువారు examine చేసి దానిని పరిష్కారము చేయవలసి వున్నది

శ్రీ యస్ వేమయ్యా - అధ్యక్షా ఈ చేపలుపట్టే సొసైటీ చాల పేద సొసైటీ మంత్రిగారు ఏదో ఒక రిపోర్టు వచ్చిందని అన్నారు దానిని తొందరగా తెప్పించి ప్రభుత్వ లెవెల్‌లో ఆర్డర్సు ఇస్తే వారు ఆర్థికంగా బాగుపడడానికి, చేపలు పట్టుకొని వ్యాపారము సాగించడానికి వీలు అవుతుంది కనుక 2 3 మాసాలలో అయినా ఉత్తర్వులు పంపిస్తారా?

శ్రీ యమ్ నరసింగరావు - రెవెన్యూడిపార్ట్‌మెంటువారు దానిని auction చేశారు కనుక కలెక్టరు దగ్గరనుంచి రిపోర్టువచ్చినది Fisheries Department వారు ఆ సొసైటీవారినుంచి డబ్బు అడగకూడదని వ్రాశారు కలెక్టరు వ్రాసిన రిపోర్టుపైన రెవెన్యూబోర్డువారు పరిష్కారము చేయవలసివుంది

శ్రీ యస్ వేమయ్యా దీనిమీద final orders pass చేసేముందు తహశీలుదారు దగ్గరనుంచి, డెప్యూటీ కలెక్టరు దగ్గరనుంచి రికార్డు అంతా తెప్పించి నట్లయితే న్యాయము కలుగచేయడానికి వీలు కల్గుతుంది కాబట్టి వారి రిపోర్టు ననుకూడా పరిశీలించి న్యాయము కలుగ చేస్తారా?

శ్రీ యస్ నరసింగరావు చూస్తాము

## *Staff Quarters of the I D Hospital at Bhadrachalam*

205 –

*153 (1844) Q*Smt P Vaniramana Rao* (*Bhadrachalam Reserved*) Will the hon Minister for Health and Medical be pleased to state

(a) Is it a fact that a private land is being acquired for the construction of staff quarters of the I D Hospital at Bhadrachalam , and

(b) if so, the reasons for acquiring the private land when Government land is available in the neighbourhood ?

*The Minister for Health and Medical (Sri P V G Raju)* – (a) Yes, Sir,

(b) No Government land is available in the vicinity of the I D Hospital Bhadrachalam

శ్రీమతి వాణీ రమణారావు – అక్కడ గవర్నమెంటు సైటు వుండగా ప్రైవేటు సైటు ఎందుకు తీసుకొంటున్నారు?

శ్రీ వి వి జి రాజు –హాస్పటల్ కు దగ్గరగా లేదని సమాధానము ఇప్పుడే ఇచ్చినాను

## *Silicosis*

206—

*173 (1921) Q —*Sri Vemayya* Will the hon Minister for Health and Medical be pleased to state

(a) the No of persons now suffering from silicosis in the State ,

(b) the various facilities provided to them , and

(c) whether the incidence is on the increase or decrease with reference to the figures in the corresponding previous 3 years in the State ?

*Sri P V G Raju* – (a) Only eight persons

(b) No special facilities are provided to the patients suffering from Silicosis

(c) The number of in-patients treated in the years–

| | | |
|---|---|---|
| 1958 | — | Nil |
| 1959 | — | 15 |
| 1960 | — | 14 |
| 1961 | — | 8 |
| | | (to-date) |

the incidence of Solicosis is not on the increase

శ్రీ యస్ వేమయ్య —అధ్యక్షా ఎలికాన్స్ టి బి కంటె చాల ప్రమాదముగావుంది ఆ జబ్బు వచ్చిన తరువాత సామాన్యముగా బ్రతకడంలేదు మైకా ఏరియాలలోని రాయల్టీవల్ల, సెస్సులవల్ల మనకు డబ్బువస్తుంది ఆ డబ్బుతో అక్కడ ఒక హాస్పటలును నిర్మించేదానికి సదుపాయము కలుగ చేస్తారా ?

*Sri P V G Raju* —Only eight patients for the whole of 1960-61 and we cannot build a hospital for eight patients

శ్రీ ఎస్ వెమయ్య —మైకా అసోసియేషన్‌వారు టి బి హాస్పటల్‌లో అయినా రిజర్వేషన్ చేయమని డబ్బుకట్టినా కూడా రిజర్వేషన్ ఇవ్వడంలేదు దానినిగురించి ప్రభుత్వమువారు facility కలుగజేస్తారా ?

శ్రీ పి వి జి రాజు —ఈ హాస్పిటల్‌లో treatment ఇస్తున్నారని నేను అనుకొంటున్నాను

శ్రీ వి సుందరయ్య (గన్నవరం) —అధ్యక్షా, లేబరు మినిష్టరుగారు సమాధానము చెపుతూ 64 కేసులకు అప్లికేషనులు వస్తే 12 కేసుల విషయములో Compensation ఇవ్వమని చేశాము అని అన్నారు అందుచేత 8 మంది ఏ రకముగా treat చేయబడ్డారు మిగిలినవారు ఎందుకు treat చేయబడలేదో ప్రభుత్వము విచారిస్తుందా ?

శ్రీ పి వి జి రాజు —నాకు తెలియదు లేబరు మినిష్టరుగారు దానికి సమాధానము ఇస్తారు

శ్రీ యన్ రామచంద్రారెడ్డి —హాస్పిటల్‌లో పోయారో లేదో ఆ సమాధానము నేనుఇచ్చే పరిస్థితులలో లేను 18 కేసులువున్నవి Medical Board inspect చేస్తున్నది అని చెప్పాను కాని హాస్పటల్ విషయము నాకు తెలియదు

మిస్టర్ స్పీకర్ —Compensation చచ్చినవారి కుటుంబాలకా ? 18 మంది చనిపోయారన్నమాట ఏ సంవత్సరములో జరిగింది

శ్రీ యన్ రామచంద్రారెడ్డి —మొత్తముమీద ఇచ్చారు సంవత్సరము వారీ ఇవ్వలేదు

శ్రీ వి సుందరయ్య —64 మంది అప్లికేషన్సు పెట్టారు గత సంవత్సరం ఈ సంవత్సరం 64 కేసులను మెడికల్ బోర్డు examine చేసి 12 మందికి compensation ఇవ్వాలని మిగిలినవారికి ఇవ్వవలసిన అక్కరలేదని తీర్పు చెప్పింది ఆర్డరు పాస్ అయిన ఒక నెల రోజుల లోపల ఇవ్వాలని వున్నప్పటికి ఇంతవరకు వారికి compensation ఇవ్వలేదు నిన్నటి [illegible] దృష్టికి తెచ్చాను అనుకోండి దానికి [illegible]

తీసుకొంటామన్నారు ఎలికాసన్ తీవ్రమైన జబ్బు కాబట్టి Mine owners చికిత్స చేయించే దానికోసము బాధ్యత తీసుకోవలసిన అవసరం వుంటుంది Medical Board దగ్గరకు 64 కేసులు వస్తే 12 కేసులు అంగీకరించినపుడు హాస్పిటల్ లో treatment అనేది లేకుండా వుండడమనే విషయము విచారిస్తారా ?

*Sri P V G Raju* —There is another scheme of the Government of India and probably these people are getting treatment under that This pertains to the Government of Andhra Pradesh institutions and the number of people treated in our institutions We do not know how many are treated by the E S I scheme or any other scheme that may be there under the insurance scheme

## *Eradication of Malaria*

207—

*184 (2114) Q —*Sri P Mahendranath* [*Put by Sri E Chinnappa*] —Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) the steps taken by the State Government for the eradication of Malaria, and

(*b*) the amount spent by the Government towards this programme so far?

*Sri P V G Raju* -(*a*) A note is placed on the Table the House is placed

(*b*) During the first Five Year Plan a sum of Rs 46 88 lakhs was spent on anti - Malarial operations in the entire Andhra Pradesh During the Second Five Year Plan Rs 79 331 lakhs was spent and an expenditure of Rs 325 85 lakhs is envisaged during the Third Five Year Plan period

## *Paper placed on the Table of the House*

Before participating in National Malaria Eradication programme, anti-malarial operations were taken up on a large scale with the start of National Malaria Control Programme units in Andhra Pradesh Subsequently with the change in the concept from Control to Eradication, the National Malaria Control programme in Andhra Pradesh was switched over to National Malaria Eradication programme in the year 1958 In the National Malaria Central Programme in Andhra Pradesh 9 units were operating and each unit was expected to give protection to one million population, exposed to the

risk of malaria Subsequently i e, in 1959-60 the remaining 24 5 million population was also protected with the establishment of 24 5 Hypo-endemic units

In the year 1958-59 the initial step was to augment the existing National Malaria Control prcgarmme units of which there were 9 in Andhra Pradesh - 3 in Telengana and 6 in Andhra region This phase-attack phase which is expected to last for 3 years i e, 1958-59, 1959-60, 1960-61 is in progress in the State and as expected the primary object is to obtain a totality of coverage i e, it is expected that every roofed structure in the entire Andhra Pradesh will be sprayed with D D T during this attack phase Hereby the entire population of 31 5 million of Andhra Pradesh (population figures taken according to 1951 census) is protected under the National Malaria Eradication Programme

From April 1960 the surveillance phase has begun and a surveillance organisation has been started in all the 31 5 units functioning in the State except in the 2 units which are functioning in the Agency area where a surveillance programme is to begin later In this surveillance phase each unit officer has an additional staff consisting of 26 surveillance inspectors and 100 surveillance workers It is expected tnat each Inspector will have 40,000 population and each worker will have 10,000 population under his care Thus each inspector will have 4 workers under him It is estimated that each surveillance worker will have to visit 2000 houses every fortnight regularly The Surveillance worker has to make a house to house visit and record all cases of fever either at the time of his visit or during, his previous to his present visit If he detects any such case he administers antimalarial drugs to the person concerned and simultaneously obtain blood smears from the patient If this smear which is later examined in the laboratory is found to contain malaria parastie the patient is again contacted and treated with other special drugs so as to give him a radical cure

788 surveillance Inspectors and 3 150 surveillance workers are attending to the surveillance organisation in addition to Health Officers and Zonal Officers

*Sri P Rajagopala Naidu* Is it a fact that mosquitoes are becoming resistant to D D T?

*Sri P V Raju* That is what the scientists say, Sir I do not know

*Mr Speaker* On the one side, you are allowing mosquitoes to grow by not providing drainage schemes, and on the other side you want to eradicate malaria Are these two consistent ?

*Sri P V G Raju* The Minister for Municipal Administration Mr M Narasinga Rao can tell you about it I am sorry I cannot tell

శ్రీ డి రామబ్రహ్మం (కుప్పం) —డి డి టి spray చేస్తున్న ప్రదేశాలలో కూడ ఈ చీటి ఈగలు పెద్దవి అయిపోతున్నవి అక్కడకు వచ్చిన ఆఫీసర్లను అడిగితే దీనితో మలేరియా ఈగలు చనిపోతాయి మిగతా ఈగలు చనిపోవని చెప్పారు కాబట్టి ఇది మలేరియా వున్న ప్రదేశాలలో spray చేస్తూ లేనిచోట్ల చేయకుండా వుండి public money waste చేయకుండా చూస్తారా ?

*Sri P V G Raju* —I do not know from where the hon Member got the information D D T kills all insects

## *Grazing Fee in the Forests*

208—

*55 (1005) Q —*Sri B. Sankariah* [*Put by Sri G Yellamanda Reddy*] —Will the hon Minister for Agriculture, Labour and Forests be pleased to state

(*a*) the number of districts where grazing fee in forests is abolished and free grazing allowed on account of drought conditions this year and

(*b*) whether orders have been issued to all the districts in which free-grazing is permitted by the Government?

*The Minister for Agriculture and Labour* (*Sri N. Ramachandra Reddy*) —(*a*) In the following areas free grazing of cattle, (except goats) in the Reserve Forests ordinarily open for grazing is allowed

1 Kurnool District

2 Anantapur District

3 Cuddapah District

4 Chittoor District

5 Palnad and Venukonda taluks of Guntur district

6 Kanigiri and Udayagiri taluks of Nellore district

(*b*) The Collectors of Districts are empowered to allow free grazing in Reserve Forests wherever necessary

శ్రీ డి రాజగోపాలరాయుడు — ఈ grazing fees చాలా హెచ్చుగా వుందని ఆందోళన జరుగుతుంది దీనిని తగ్గించే ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ప్రస్తుతము తగ్గించే ఆలోచనలేదు

## *Salary of the Watchers in Upper Godavari Division of the Forest Department*

209—

*141 (1793) Q—*Sri Md Tahseel (Bhadrachalam - General)* —Will the Minister for Agriculture, Labour and Forests be pleased to state

(*a*) the amount of salary being paid to the watchers, working in the Upper Godavari division of the Forest Department and

(*b*) whether their salary will be enhanced as no girijan should be paid less than Rs 1-8-0 for the work obtained from him in view of the fact that most of the watchers are girijans?

*Sri N Ramachandra Reddy* -(*a*) Basic pay Rs 15/-

D A Rs 18/-

H R A Rs 0 50 nP

(Total Rs 33 50 nP )

(*b*) The proposal is under examination of the Government

శ్రీ మహమ్మదు తహశీలు — అధ్యక్షా, వారికిచ్చే జీతాలు చాలా తక్కువగా వున్నవి గిరిజనులచేత పనులు చేయించుకొన్నట్లయితే రు 1-8-0కు తక్కువ కాకుండా ఇవ్వాలని చట్టము వుంది అటువంటప్పుడు ఇంత తక్కువ ఇచ్చేదానికి కారణమేమిటి? ఎప్పటిలోగా ఇది examine చేయిస్తారు? ఎప్పుడు అమలులోకి వస్తుంది?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి — గౌరవసభ్యులు చెప్పినమాట వాస్తవము ఇప్పుడు జీతాలు తక్కువగా వున్నవని, వాటిని హెచ్చించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది త్వరలోనే చర్య గైకొనబడుతుంది

శ్రీ డి కొండయ్య చౌదరి ఈ వాచర్సు 20 30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా regularise చేయలేదు కనుక వారిని regularise చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి – అది ఆలోచనలో వుంది Fundamental Rules Andhra Leave Rulesఅవన్నీ apply చేసి వీరి service conditions బాగుచేయాలని ఆలోచన వుంది

శ్రీ పి సుందరయ్యా – Pay Committee లో ఇలాంటి వర్కర్సు అందరిని permanent చేసి ఆ scales ను వారికి apply చేయాలని అంటే ఈ వాచర్సుకు ఎందుకు apply చేయలేదు?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి – Temporary services అని చెప్పి forest watchers ను ఏర్పాటు చేశారు ఇప్పుడు వారిని పెర్మనెంటు చేసి ఈ rules అన్నీ వారికి కూడా apply చేయాలని ఆలోచనలో వుంది Last Grade employees కు ఇచ్చే స్కేలునే వీరికికూడా ఇవ్వాలని ఆలోచనలో వుంది

శ్రీ పి సుందరయ్యా ఎప్పటికి ఈ ఆలోచన పూర్తి అవుతుంది? ఆర్డర్సు ఎప్పుడు pass చేస్తారు?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి – సాధ్యమయినంత త్వరలో

శ్రీ పి సుందరయ్యా – అధ్యక్షా, మా హక్కులు కాపాడాలి ఇది 3 సంవత్సరాలనుంచి జరుగుతోంది

మిస్టర్ స్పీకర్ – 3, 4 నెలలలోగా చేయడానికి వీలు కనపడుతున్నదా?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి ఇట్లా చెప్పగలను మేము proposals పంపించాలి Finance Minister గారు, వారి సెక్రటరి అంతా ఆలోచనచేయాలి తరువాత అప్పుడు

*Mr Speaker* - So, it may take a year

*Sri N Ramachandra Reddy* - I cannot say It may be less than a year

మిస్టర్ స్పీకర్ – ఒక సంవత్సరం పట్టేటట్లు వుంది కొత్త అసెంబ్లీ, కొత్త మినిస్ట్రి చూసుకొంటుంది

శ్రీ పి సుందరయ్యా — మొదట ఇచ్చిన సమాధానానికి ఇప్పుడు ఇచ్చిన సమాధానానికి చాలా వ్యత్యాసముంది "Proposals మా ముందున్నవి 20 సంవత్సరాలనుంచి టెంపొరరీగా పని చేస్తున్నారు వారిని పెర్మనెంటు చేయాలని, వారికి జీతాలు హెచ్చు చేయాలనే విషయము పూర్తిగా పరిశీలిస్తున్నాము. వున్నది పాటన్నిటిని ఆలోచనచేసి orders [illegible] మొదట అన్నారు

ఇప్పుడు అటువంటి prop als రావాలి ఒదికి ఎంపాలి Finance Minister గారికి పంపించాలనే మాట చెప్తున్నారు ఏది నిజమని అనుకోవాలి ఆ proposals examination లో వున్నవా? ఇప్పుడు అసెంబ్లీలో అడిగిన తరువాత proposals మరల తెప్పించి ఆలోచన చేయవలసి వుందా?

శ్రీ యస్ రామచంద్రారెడ్డి - జీతాలు తప్పుగా వున్నవని మనవి చేశాను కాని orders pass చేస్తామని మనవి చేయలేదు

మిస్టర్ స్పీకర్ — ఏ stage లో వున్నదో చెప్పగలరా?

శ్రీ యస్ రామచంద్రా రెడ్డి — ఆలోచనలో వున్నవి పరిశీలనలో వున్నవి

మిస్టర్ స్పీకర్ — ఆలోచన కాదు Forest Department వద్దనా రెవెన్యూ డిపార్టుమెంటు వద్దనా, సెక్రెటేరియట్‌కు వచ్చినవా?

శ్రీ యస్ రామచంద్రా రెడ్డి - సెక్రెటేరియట్‌లో వున్నవి

శ్రీ కె యల్ నరసింహా రావు - ఏజన్సీ ప్రాంతాలలో 45 రూ॥ ల కంటె తక్కువ జీతము ఇవ్వ వద్దని అలా ఇచ్చినట్లయితే గవర్నమెంటు action తీసుకొంటుందని ఒక regulation వుంది వారికి ఆ మేరకు వేతనము ఇవ్వ వలసిన బాధ్యత ప్రభుత్వము మీద లేదా? గవర్నమెంటు regulation ను violate చేస్తు ఎందుకు తక్కువ జీతము ఇస్తున్నది?

శ్రీ యస్ రామచంద్రా రెడ్డి - Last grade employees కు ఉన్న scales వీళ్ళకు apply చేస్తే, 4, 6, రూపాయలు వాళ్ళకు దొరుకు తాయి ఆ scales వాళ్ళకు apply చేయాలని ఆలోచన ఉన్నదని మనవి చేస్తు న్నాను

శ్రీ కె ఎల్ నరసింహా రావు - Regulation ఆ area లో చాలా కాలంనుంచి అమలులో ఉన్నది అక్కడ రైతులు ఆ మేరకు ఇస్తున్నారు జీతాలు అటువంటప్పుడు Central Government యొక్క Regulations ను violate చేసి, ఇదివరకు ఏదైతే తక్కువ జీతం ఇస్తున్నారో దాన్నంతా భర్తీ చేయడం కొరకు ప్రభుత్వము ఆలోచిస్తుందా?

శ్రీ యస్ రామచంద్రా రెడ్డి — ఇదివరకు జరిగిన అన్యాయాన్ని regularise చేయాలనే ఆలోచన ఉన్నది

శ్రీ పి సుందరయ్య — అన్యాయాన్ని regularise చేసేదానికి ప్రభుత్వము పూనుకుంటున్నదని సమాధానం చెప్పితే మేము ఏమి చేయాలో తెలియడం లేదు

మిస్టర్ స్పీకర్ — అన్యాయాన్ని పోగొట్ట చేయడం అన్నమాట

శ్రీ యన్ రామచంద్రా రెడ్డి — 45 రూపాయలు ఇవ్వవలెననప్పుడు అది ఇవ్వటం లేదని చెప్పుతున్నారు గనుక ఆ అన్యాయం జరుగకుండా దానిని regularise చేయాలని ఆలోచన చేయబడుచున్నది

శ్రీ ఎం పల్లం రాజు — కరువు భత్యంతో సహా 52 రూపాయలు పై చిల్లర ముట్టుతుంది అందుచేతనే ఈ salary కూలి కంటె ఎక్కువగా ముట్టుతుంది కనుకనే దానిని regularise చేయడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది దానిని examine చేస్తున్నట్లు ఉన్నది అది Secretariat లో ఉన్నది

శ్రీ పి సుందరయ్య — మాజీ, అటవీశాఖ మంత్రి గారు ఏమో 52 రూపాయలు వారికి ముట్టుతుందని అంటున్నారు ఈ మంత్రిగారేమో అసలు జీతము 18 రూపాయలు, కరువు భత్యము 18 రూపాయలు ఇంటి అద్దె 50 నయా పైసలు ముట్టుతుందని చెపుతున్నారు అంటే మొత్తము 36 50 న పైసాలు అన్నమాట ఈ రెండింటిలో ఎవరి మాట నమ్మమంటారు

శ్రీ ఎం పల్లం రాజు — 18+18+15 మొత్తం 51 రూపాయలు ముట్టుతూందండి

శ్రీ మహమ్మద్ తహశీల్ — ఇప్పుడు 15 రూపాయలు అనేది ఇవ్వడం లేదండి 36 రూపాయలు మాత్రమే వాళ్లకు ముట్టుతున్నది

మిస్టర్ స్పీకర్ — లేదు, 15 కూడా ముట్టుతుందని అంటున్నారు

శ్రీ పి సుందరయ్య — మాజీ మంత్రి గారు ముట్టుతుంది అంటే వీరు లేదంటారు ఏది నమ్మమంటారు?

మిస్టర్ స్పీకర్ — 51 ముట్టుతున్నవి కదా

శ్రీ ఎన్ రామచంద్రా రెడ్డి — ఇప్పుడు ఉన్న information బట్టి 38 50 న పైసలు ముట్టుతున్నది

## *Auction of Forest Coupes in Telangana*

210—

*101 (1593) Q —*Sri P Rajagopal Naidu* -Will the hon Minister for Agriculture, Labour and Forests be pleased to state

(a) whether it is a fact that forest contractors in Telangana Region boycotted the auctions conducted during November 1960 for the *forest coupes* ;

(*b*) if so, the reasons therefor and

(*c*) the loss incurred by the Government due to that boycott?

*Sri N Ramachandra Reddy* -(*a*) Yes Sir

(*b*) The contractors have made certain representations for change of certain sale conditions etc Pending orders of the Government on them, they did not take part in the Sales The Government have since issued orders on the representations

(*c*) There can be no loss to the Government if the sales are not attended to by the contractors

శ్రీ వి రాజగోపాల నాయుడు — ఇప్పుడు rangewise గా ఈ sales అంతా పెడుతున్నారు దానికి ఒక demarcated limit ఏమీ లేదు కాని block అయితే ఒక definite unit గా ఉంటుంది Guard దానికి incharge గా ఉంటాడు Ranger క్రింద block ఉన్నది కనుక blockwiser గా ఈ rules పెట్టినట్లయితే, competitions ఎక్కువమందిఉంటారు దానివల్ల sale proceeds ఎక్కువ వస్తాయి కనుక ఈ sales blockwise గా చేస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — ఎట్లా ఎక్కువ వచ్చే దానికి వీలు ఉన్నదో ఆ విధంగా చేయడానికి ఆలోచన చేస్తాము